## అసెంబ్లీ సాక్షిగా.. గ్రానైట్ అక్రమాలపై సిబిసిఐడి విచారణకు

# ఆదేశం



16లో

కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దశాబ్ద కాలంపైగా సాగుతున్న గ్రానైట్ అక్రమ మైనింగ్, సినరేజి ఫీజుల ఎగవేత అంశంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా సిబిసిఐడి విచారణకు ఆదేశించడం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది.

2014 నుంచి అక్రమ మైనింగ్ పై సమగ్ర దర్యాప్తు
సినరేజి ఫీజులు కట్టిస్తాం.. సీఎం రేవంత్ సంచలన ప్రకటన




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 30, మార్చి 2026 | 16 పేజీలు






# అభివృద్ధికి అర్ధరాత్రి బ్రేక్

2లో

కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నెల 31న (మంగళవారం) జరగనున్న తొలి కౌన్సిల్, బడ్జెట్ సమావేశం ముంగిట ఖిటెండర్ల రద్దుఖి, డీజిల్ బిల్లుల అంశం పెను దుమారానికి తెరలేపుతుంది. రూ. 50 కోట్ల అభివృద్ధి పనులకు బ్రేక్ పడటంతో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది.

### రేపే తొలి కౌన్సిల్.. బడ్జెట్ భేటీ
### డీజిల్ బిల్లుల గందరగోళం..!
### ప్రజల చూపు...కౌన్సిల్ వైపు





నిలిచిపోయిన ప్రగతి పనులు: కార్పొరేషన్‌లో తొలి కౌన్సిల్,బడ్జెట్ సమావేశంలో టెండర్ల రద్దు అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద రూ.50 కోట్లతో చేపట్టాల్సిన పనులపై తీసుకున్న నిర్ణయాలు కార్పొరేషన్ వర్గాల్లో చర్చలకు దారితీస్తున్నాయి. అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని భావించిన సమయంలో ప్రక్రియ నిలిచిపోవడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది.



## ఇప్ప పువ్వు..
# ఔషధాల నెలవు

### పలు వ్యాధులకు నయం చేసే దివ్య ఔషధం



2లో

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: కాలగర్భంలో మనుషుల రోగాలకు నయం చేసే పలు చెట్ల మొక్కలు, పుష్పాలు, పువ్వులు కలిసి పోతున్నాయి. వాతావరణం లో నెలకొన్న కాలుష్యం, వాటి నివారణకు మనుషులు తీసుకోవలసిన నిర్లక్ష్యంతో ఔషధాలు కాస్త కనుమరుదయ్యే పరిస్థితి నెలకొంది. అందులో భాగంగానే గిరిజనులకు ప్రధాన ఉపాధి మార్గంగా నిలిచే ఇప్ప పువ్వు లో ఎన్నో ఔషధ గుణాలు మెండుగా ఉన్నాయి. గతంలో గిరిజన ప్రజలు ప్రధాన వృత్తిగా భావించి ఇప్పపువ్వు సేకరణను కులవృత్తిగా మార్చుకొని జీవనం సాగించేవారు.

# అక్రమ మట్టి దందా..!

మంగేల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న జెసిబి..
అధికారిక అనుమతులు లేకుండా చెరువులో మట్టి తరలింపు..
అడ్డుకున్న గ్రామ సర్పంచ్, గ్రామస్తులు

2లో

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం మంగేల గ్రామంలోని చెరువులో జెసిబి తో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టగా గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం గ్రామస్తుల ఆధ్వర్యంలో అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్నట్లు గ్రామ సర్పంచ్ మనకు సతీష్ తెలిపారు. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన గ్రామస్తుడు కూసనపెల్లి గంగాధర్ తన సొంత జెసిబితో అక్రమంగా చెరువులో మట్టి తవ్వకం చేపట్టాడని అధికారికంగా గ్రామ సచివాలయంలో కానీ రెవెన్యూ అధికారుల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులో మట్టి తవ్వుకుంటూ తరలిస్తున్నాడు అనే సమాచారం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ , పాలకవర్గం మరియు గ్రామస్తులు జెసిబి ల వద్దకు వెళ్లి చెరువులో మట్టి తవ్వుతున్న స్థలాన్ని పరిశీలించారు.






# అభివృద్ధికి అర్ధరాత్రి బ్రేక్

### రేపే తొలి కౌన్సిల్.. బడ్జెట్ భేటీ
### డీజిల్ బిల్లుల గందరగోళం..!
### ప్రజల చూపు...కౌన్సిల్ వైపు

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ నెల 31న (మంగళవారం) జరగనున్న తొలి కౌన్సిల్, బడ్జెట్ సమావేశం ముంగిట ఖిటెండర్ల రద్దుఖి, డీజిల్ బిల్లుల అంశం పెను దుమారానికి తెరలేపుతుంది. రూ. 50 కోట్ల అభివృద్ధి పనులకు బ్రేక్ పడటంతో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మొదలైంది.

**నిలిచిపోయిన ప్రగతి పనులు:**

కార్పొరేషన్‌లో తొలి కౌన్సిల్,బడ్జెట్ సమావేశంలో టెండర్ల రద్దు అంశం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద రూ.50 కోట్లతో చేపట్టాల్సిన పనులపై తీసుకున్న నిర్ణయాలు కార్పొరేషన్ వర్గాల్లో చర్చలకు దారితీస్తున్నాయి. అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని భావించిన సమయంలో ప్రక్రియ నిలిచిపోవడం అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే ముందు టెండర్లు పిలవడంతో పనులు త్వరలో ప్రారంభమవుతాయని అభిప్రాయపడ్డారు.టెండర్ ప్రక్రియ పూర్తి దశకు చేరుకునేలోపే ఇటీవలే అకస్మాత్తుగా రద్దు చేయడంతో అభివృద్ధి ప్రణాళికలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు..

**అర్ధరాత్రి టెండర్ల రద్దు:**

టెండర్లను అర్ధరాత్రి సమయంలో రద్దు చేసినట్లు సమాచారం వెలువడటంతో ఈ నిర్ణయంపై నగరంలో చర్చ మొదలైంది. సాధారణ పరిపాలనా విధానాల్లో భాగంగా తీసుకునే నిర్ణయాలకు సంబంధించి స్పష్టత ఉండాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ చర్యకు సంబంధించిన అధికారిక కారణాలపై స్పష్టమైన వివరాలు వెలువడకపోవడం గమనార్హం. సాంకేతిక లేదా పరిపాలనా కారణాలతో ఈ నిర్ణయం




తీసుకున్నారనే వాదనలు వినిపిస్తున్నప్పటికీ, రాజకీయ జోక్యంతోనే టెండర్లు రద్దు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అందుకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

**డీజిల్ కుంభకోణం బయటపడేనేనా....?**

గతంలో జరిగిన డీజిల్ కుంభకోణం విషయంపై ప్రత్యేక విచారణ చేపట్టే విధంగా అధికారులపై ఒత్తిడి తెచ్చే విధంగా కొందరు నాయకులు కౌన్సిల్ సమావేశంలో మాట్లాడబోతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి.నగర అభివృద్ధిని కాంక్షించే యువతరం నాయకులు కార్పొరేటర్లుగా ఎన్నికవడంతో కొన్ని సంవత్సరాల పాటు నిరాటంకంగా సాగిన డీజిల్ దొంగ బిల్లుల వ్యవహారం తెర మీదకు వచ్చిన విషయం పాఠకులకు విదితమే...అదే విషయంపై కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశంలో నిలదీయబోతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఎక్కువ శాతం నూతన సభ్యులు ఉండడంతో డీజిల్ బిల్లుల వ్యవహారంపై వాడి వేడి చర్చ జరుగుతోందని తెలుస్తుంది.

**మంగళవారం సమావేశంపై దృష్టి:**

రేపు జరగనున్న తొలి కౌన్సిల్,బడ్జెట్ సమావేశంలో టెండర్ల రద్దు అంశం, డీజిల్ బిల్లుల విషయం ప్రధానంగా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.టెండర్ల రద్దు వెనుక కారణాలు,డీజిల్ బిల్లులపై స్పష్టత ఇవ్వాలని కార్పొరేటర్లు కోరే అవకాశం ఉన్నట్లు సమాచారం... అవసరమైతే టెండర్ల ప్రక్రియ తిరిగి ప్రారంభించడంతో పాటు, డీజిల్ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశం తర్వాత టెండర్ల వివాదంతో పాటు డీజిల్ బిల్లుల విషయంపై స్పష్టత వచ్చే అవకాశం ఉండొచ్చని,కార్పొరేషన్ వర్గాలతో పాటు నగర ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఇప్ప పువ్వు.. ఔషధాల నెలవు

### పలు వ్యాధులకు నయం చేసే దివ్య ఔషధం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** కాలగర్భంలో మనుషుల రోగాలకు నయం చేసే పలు చెట్ల మొక్కలు, పుష్పాలు, పువ్వులు కలిసి పోతున్నాయి. వాతావరణం లో నెలకొన్న కాలుష్యం, వాటి నివారణకు మనుషులు తీసుకోవలసిన నిర్లక్ష్యంతో ఔషధాలు కాస్త కనుమరుదయ్యే పరిస్థితి నెలకొంది. అందులో భాగంగానే గిరిజనులకు ప్రధాన ఉపాధి మార్గంగా నిలిచే ఇప్ప పువ్వు లో ఎన్నో ఔషధ గుణాలు మెండుగా ఉన్నాయి. గతంలో గిరిజన ప్రజలు ప్రధాన వృత్తిగా భావించి ఇప్పపువ్వు సేకరణను కులవృత్తిగా మార్చుకొని జీవనం సాగించేవారు. కాలక్రమేనా అడవులు కాస్త అన్యక్రాంతం అవడంతో ఇప్ప పువ్వు సేకరణ కాస్త కనుమరుగయిపోయింది. దీంతో గిరిజన ప్రాంత ప్రజలు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను అన్వేషించుకున్నారు. కానీ ఆ ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు గిరిజనులకు ఉపాధి కల్పించకపోవడంతో జీవనోపాధికి తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా, పూర్వకాలంగా వస్తున్న ఇప్పపువ్వు సేకరణ పై దృష్టి సారించారు. గిరిజన ప్రాంతాలలో ఇప్ప (మహువా) పువ్వు ప్రధాన అటవీ ఉత్పత్తిగా ఉండేది . గిరిజన కుటుంబాల జీవనాధారంగా నిలిచేది. ప్రతి సంవత్సరం సీజన్ సమయంలో గిరిజనులు అడవుల నుంచి ఇప్ప పువ్వులను సేకరించి, వాటిని విక్రయించడం ద్వారా తమ కుటుంబాలను పోషించుకునేవారు. ప్రభుత్వం ముందుకు వచ్చి ఇప్ప పువ్వును నేరుగా కొనుగోలు చేయడం ద్వారా గిరిజనులకు జీవనోపాధి కి సులభంగా దోహదపడుతుంది. గిరిజనులకు న్యాయమైన ధర లభించడంతోపాటు,ఇప్ప చెట్టు ను "ట్రీ ఆఫ్ లైఫ్ " అని కూడా పిలుస్తారు.

**ఇప్పపువ్వులో ఔషధాలు**

ఇప్ప పువ్వు వల్ల చాలా సైంటిఫిక్ బెనిఫిట్స్ ఉన్నాయి. వాటి నుండి ఆయిల్, స్వీట్స్, పానీయాల తయారీకి ఉపయోగిస్తారు. ప్రధానంగా మెడిసినల్ వాల్యూస్ ఇప్ప పువ్వు నుండి తీసిన ఆయిల్ స్కిన్ ప్రాబ్లం, జాయింట్ పైన్స్ కి వినియోగించుకోవచ్చు. ఇప్ప ఇవ్వుతో తయారుచేసిన లడ్డులు గర్భిణీలకు చాలా ఉపయోగపడతాయని వైద్యులు సూచిస్తున్నారు. గిరిజన ప్రాంతాల్లో అటవీ అధికారులు కూడా ఇప్ప చెట్లను ఎక్కువ నాటి, వాటి పరిరక్షణకు అటవీశాఖ అధికారులు రక్షణ చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**ఇప్ప పువ్వు ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి నరేష్ నాయక్, సర్పంచ్**

గిరిజనలు అటవీ ప్రాంతంలో సేకరించిన ఇప్ప పూను ప్రభుత్వమే తగిన మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలి. తద్వారా గిరిజన ప్రాంత ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించడం తోపాటు అన్ని రంగాల్లో రాణిస్తారు.



# సీఎం రేవంత్ రెడ్డిని సత్కరించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వృద్ధుల బిల్లుకు ఆమోదం తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ , జవాబు దారితనం మరియు పర్యవేక్షణ బిల్లు ఆమోదం సందర్భంగా ఈ రోజు ఆదివారం అసెంబ్లీలో - సీఎం రేవంత్ రెడ్డి ని సత్కరించిన సంక్షేమ శాఖ అడ్లురి లక్ష్మణ్ కుమార్ తల్లిదండ్రుల సంరక్షణకు చట్టబద్ధ బలం కల్పించే కీలక బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉన్నతాధికారులు కలిసి మర్యాదపూర్వకంగా సత్కరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ కార్యదర్శి అనితా రామచంద్రన్, వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన తెలంగాణ ఉద్యోగుల బాధ్యత - తల్లిదండ్రుల సంరక్షణ పర్యవేక్షణ బిల్లు-2026"ను వృద్ధుల సంక్షేమానికి చారిత్రాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, తల్లిదండ్రులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తుచేసేలా ఈ చట్టం రూపొందించామని తెలిపారు. కుటుంబ విలువలు క్షీణిస్తున్న నేపథ్యంలో వాటికి చట్టబద్ధ బలం ఇవ్వడం అవసరమైందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, సామాజిక బాధ్యతతో ఈ బిల్లు సాధ్యమైందని కొనియాడారు. ఈ చట్టం అమలుతో వృద్ధులపై నిర్లక్ష్యానికి చెక్ పడటమే కాకుండా, వారి సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వృద్ధుల గౌరవాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలో బాధ్యతాయుత ధోరణిని పెంపొందించే దిశగా కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు.





# అక్రమ మట్టి దందా..!

### మంగేల చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న జెసిబి..
### అధికారిక అనుమతులు లేకుండా చెరువులో మట్టి తరలింపు..
### అడ్డుకున్న గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తులు.

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం మంగేల గ్రామంలోనీ చెరువులో జెసిబి తో అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టగా గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం గ్రామస్తుల ఆధ్వర్యంలో అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్నట్టు గ్రామ సర్పంచ్ మనకు సతీష్ తెలిపారు.వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన గ్రామస్తుడు కూసనపెల్లి గంగాధర్ తన సొంత జెసిబి తో అక్రమంగా చెరువులో మట్టి తవ్వకం చేపట్టాడనీ అధికారికంగా గ్రామ సచివాలయంలో కానీ రెవెన్యూ అధికారుల ద్వారా ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులో మట్టి తవ్వకుంటూ తరలిస్తున్నాడు అనే సమాచారం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ , పాలకవర్గం మరియు గ్రామస్తులు జెసిబి ల వద్దకు వెళ్లి చెరువులో మట్టి తవ్వుతున్న స్థలాన్ని పరిశీలించారు. అధికరికంగా ఎటువంటి అనుమతులు ఏమైనా ఉన్నాయా అని జెసిబి డ్రైవర్ను ప్రశ్నించ గా ఏ అనుమతులు లేవని, ఓనర్ చెప్తే తవ్వకాలు చేపడుతున్న అని సమాధానం ఇవ్వడంతో మట్టి తవ్వకాలను నిలిపివేశారు. జెసిబి డ్రైవర్ను చెరువులో మట్టి తవ్వడంపై విచారించగా దురుసుగా ప్రవర్తిస్తూ అక్కడి నుండి వెళ్లిపోవడానికి ప్రయత్నించాడనీ, జెసిబి ఓనర్ జెసిబి తీసుకొని తనను రమ్మన్నాడని జెసిబి ని వెంటనే అక్కడి నుండి వేరే ప్రాంతానికి తరలించారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ బనక సతీష్ స్థానిక రెవెన్యూ సిబ్బందితో గ్రామాధికారితో చెరువులో అక్రమ మట్టి తవ్వకాల గురించి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఎవరికి తెలియకుండా దొంగ చాటుగా ఇలా అక్రమంగా మట్టి తవ్వకాలను చేపట్టడం దొంగచాటుగా గ్రామ సంపదను కొల్లగొడుతూ, చెరువు ఆనవాళ్లు లేకుండా చేస్తున్న ఇలాంటి చర్యలను సహించేది లేదనీ, ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తరలించడం వల్ల పర్యావరణం దెబ్బతింటోందనీ చెరువులో ఆనవాళ్లు లేకుండా ఎగుడు దిగుడు భూమి లాగా మారిపోతుందని ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. చెరువులో అక్రమ మట్టి తవ్వకం చేపట్టి అక్రమంగా తరలిస్తూ అక్రమంగా పోగు చేస్తూ లేదా ఇతరులకు అమ్ముకుంటూ గ్రామ సంపదకు గండి కొడుతున్నారని స్థానిక గిరిదావర్ ద్వారా జెసిబి ఓనర్ పైన చర్యలు తీసుకొని గ్రామ సంపద ను కాపాడలన్నారు.ఇక ముందు ఇతరులు ఎవరు కూడా అధికారుల అనుమతి లేకుండ ఇటువంటి చర్యలకు పాల్పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులం తా ఏకాభిప్రాయంతో తీన్మార్ అందించినట్టు తెలిపారు.

# భద్రాద్రి దేవస్థానంలో సదస్యం, మహదాశీర్వచనం

### తన్మయత్వంతో పులకరించిన భక్తజనం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వసంతవక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం సీతారాముల కళ్యాణం, శనివారం రామయ్య పట్టాభిషేకం వైభవంగా జరిగాయి. ఈ తరుణంలో ఆదివారం సీతారాము లకు సదస్యం, మహదాశీర్వచనం క్రతువులు శాస్త్రోక్తంగా అర్చకస్వా ములు, పారాయణదారులు, వేదపండితులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా దేవస్థానంలో ఉదయం సుప్రభాత సేవ, తిరువారాధన, బాలభోగ నివేదిన,హవనం, సేవాకాలం, బలిహరణం, మంగళాశాసనం, భద్రుని మండపంలో అభిషేకం, ఆరాధన, రాజభోగం, వేదస్వస్తి ఆరాధన వంటి కార్యక్రమాలు యధావిధిగా జరిగాయి. క్రతువులో భాగంగా శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకీలో దేవస్థానం లోని ఆవరణంలో గల బేడామండపానికి భక్తుల జయజయ ధ్వానాలు, వేదమంత్రాల నడుమ తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, మండపారాధన పూజల అనంతరం వేదపండితులు, అర్చకస్వాములు రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వవేదం, దివ్యప్రబంధం వంటి వేదవిన్నపాలు జరిపి వేదాశీర్వచనంతో క్రతువును పూర్తి చేశారు. అనంతరం స్వామి వారిని హంసవాహనంపై ఆశీనులను చేసి తిరువీధి సేవను నిర్వహించారు. ఈ క్రతువును చూపిన భక్తులు మంత్రముగ్ధులై తన్మయత్వంతో పులకరించారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థాన కార్య నిర్వహణాధికారి కే. దామోదరరావు దంపతులు, సహాయ కార్యనిర్వ హణాధికారులు శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ,పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జాతి హక్కుల కోసం పోరాడాలి

**-టాడి టాపర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్‌గౌడ్**

**-ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులకు ఘన సన్మానం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

గౌడ జాతి హక్కుల కోసం పోరాడాలని టాడి టాపర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు, జర్నలిస్టులకు ఆదివారం పెద్దపల్లి పట్టణ శివారులోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టాడి టాపర్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో గెలుపొందిన 206 మంది సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో పాటు 56 మంది జర్నలిస్టులను సన్మానించడం అభినందనీయమన్నారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేసేలా సంఘాలాతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. 30 నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఎక్స్ గ్రేషియాను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లను గౌడ జాతి బిడ్డలు ప్రణాళికాబద్ధంగా అందుకోవాలని సూచించారు. మాజీ ఎంపీ ధర్మభిక్షం, మాజీ ఎమ్మెల్యే దేశం చిన్నమల్లయ్యలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో





జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరి అన్నయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, కోట రాజబాబు, రాజమౌళి గౌడ్, నిర్వాహకులు జాగిరి అంజన్ కుమార్, బాలసాని ఈశ్వర్ గౌడ్, బాలసాని పరశురాముడు గౌడ్, పడాల సతీష్ గౌడ్, బండారి సునీల్ గౌడ్, భూషణ వేణు సురేష్ గౌడ్, బాలసాని వెంకటేశం పాల్గొన్నారు.

# గొర్ల కాపరులను మింగిన చెరువు

**-చెరువులో పడి ఇద్దరి మృతి**

**-మిన్నటిన కుటుంబ సభ్యుల రోదనలు ధర్మారంలో విషాదం**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త;





గొర్రెలను కాపాడే సమయంలో ఇద్దరి గొర్ల కాపర్ల ప్రాణాలను చెరువు బలికొన్న సంఘటన కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో విషాదాన్ని నింపింది. ఆదివారం చెరువులో గొర్రెలను శుభ్రం చేస్తుండగా ప్రమాదవ శాత్తు చెరువులో మునిగి ఇద్దరు గొర్ల కాపరులు మృతిచెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మూడికే లక్షీ       మ్రరాజం (73), కుమ్మం రవి అలియాస్ మొండయ్య(54) అనే గొర్రె కాపర్లు  చెరువులో పడి మృతి చెందారు.రోజు మాదిరిగా గొర్రెలను మేపేందుకు గ్రామంలోని ఊరచెరువు వద్దకు తోలుకెళ్లారు. ఈ క్రమంలో గొర్రెలను శుభ్రం చేసేందుకు గొర్రెలతోపాటు చెరువులోకి దిగారు. ఈ క్రమంలో లక్షీ       మ్రరాజం చెరువులోని లోపలికి వెల్లగా ప్రమాదవ శాత్తు చెరువులో మునిగి పోతుండగా కాపాడేందుకు వెళ్లిన మొండయ్య సైతం మునిగిపోవడంతో గమనించిన మరో కాపరి గ్రామస్తులకు సమాచారం అందించాడు. వారు వచ్చేలోపే





చెరువులో పడి ముని గిపోయారు. ఎస్సై ప్రశాంత్ రెడ్డి, గ్రామస్తులు చెరువు వద్దకు చేరుకుని స్థానిక మత్స్యకారుల సహాయంతో గాలించి మృతదేహాలను బయటికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఒకేసారి చెరువులో పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. మృతదేహాలపై ఇరువురి కుటుంబ సభ్యులు పడి రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. మృతుడు లక్ష్మీరాజంకు భార్య లక్ష్మీ, కుమారుడు పర్షరాములు,కూతురు జ్యోతి ఉన్నారు.మృతుడు రవి అలియాస్ మొండయ్యకు భార్య మంగవ్వ, ముగ్గురు కుమారులు ప్రశాంత్, వినయ్,వంశీ లు ఉన్నారు.మృతుల కుటుంబసభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు.బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ మిర్యాల్కర్ బాలాజీ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే దిశానిర్దేశకులు

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలోనూ,వారి భవిష్యత్తుకు సరైన దిశానిర్దేశం చేయడంలోనూ ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కొనియాడారు.జగిత్యాల మండలం అంతర్గం మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సుదీర్ఘకాలం సేవలు అందించి పదవీ విరమణ పొందిన గడ్డం మహిపాల్ రెడ్డి పదవీ విరమణ మహోత్సవం ఆదివారం అంతర్గం గ్రామంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే,మహిపాల్ రెడ్డి దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, లక్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ మహిపాల్ రెడ్డి ఎంతోమంది విద్యార్థుల ఉన్నతికి నిరంతరం కృషి చేశారని ప్రశంసించారు.పదవీ విరమణ అనంతరం కూడా వారు తన అనుభవంతో సామాజిక సేవలో ముందుండాలని,ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో విశ్రాంత జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.కార్యక్రమం ప్రారంభానికి ముందు, ఎమ్మెల్యే తన తండ్రి, ప్రముఖ న్యాయవాది దివంగత మాకునూరి హనుమంతరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా సభలో ఒక నిమిషం పాటు మోనం పాటించి నివాళులర్పించారు.ఈ వేడుకలో గ్రామ,మండల స్థాయి ప్రజాప్రతినిధులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు,పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని మహిపాల్ రెడ్డి కి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# నేటి నుండి అన్ని పి.హెచ్.సిలలో హెచ్.పి.వి వ్యాక్సిన్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గర్భాశయ క్యాన్సర్ ను నివారించేందుకు 14 సంవత్సరాలు నిండిన బాలికలకు వేసే హెచ్.పి.వి వ్యాక్సిన్ ఈనెల 30 నుండి అన్ని పి.హెచ్.సి లలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని డిఐఓ సాజిదా అన్సారి, హుజురాబాద్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు లు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ... గతంలో ఈ వ్యాక్సిన్ కేవలం హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మాత్రమే వేసేవారని, కానీ సోమవారం నుండి అన్ని పి.హెచ్.సి, యూపిహెచ్సీ లలో వేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాక్సిన్లు 14 సంవత్సరాలు నుండి 15 సంవత్సరాల లోపల ఉన్న ప్రతి బాలికకు అవసరమని, తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. హెచ్.పి.వి వైరస్ గర్భాశయ క్యాన్సర్ కు కారణమవుతుందని, ఈ వ్యాక్సిన్ వల్ల క్యాన్సర్ ను నిరోధించవచ్చన్నారు. వ్యాక్సిన్ వేసుకోవడానికి వచ్చే వారు ఆధార్ కార్డు తో పాటు ఒక సంరక్షకులు వెంట ఉండాలన్నారు.

## నేరాలు-దారుణాలు

# అటవీ భూమిని చదును చేసేందుకు ప్రయత్నం

**-అడ్డుకున్న ఫారెస్టు అధికారులు**

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని నల్లగుట్ట అటవీ ప్రాంతంలో ఆదివారం గుర్తు తెలియని దుండగులు చెట్లను నరికివేసి భూమిని చదునుచేస్తున్నారన్న సమాచారం మేరకు ఫారెస్టు డిప్యూటి రేంజ్ ఆఫీ సర్ రాఘవేంధర్, బీట్ ఆఫీసర్ బాలకృష్ణ చెట్లు నరికిన ప్రాంతానికి వెళ్లగా అధికారుల రాకనుగమనించిన వ్యక్తులు వాహనాలను అక్కడే వదిలేసి పరారయ్యారు. ఈ సందర్భంగా ఫారెస్టు అధికారులు మాట్లాడుతూ.. గుర్తు తెలియని దుండగులు ఆరు ద్విచక్రవాహనాలను అక్కడే వదిలి పారిపోయా రన్నారు. వాటిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు. చెట్లను నరికి వేసి భూమిని చదును చేసిందిఎవరూ, ఆ వాహనాలు ఎవరివి అనేది దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అటవీ భూమిలో చెట్లను నరికి వేయడంతో భావితరాలకు భవిష్యత్తుకు ఆధారమైన అటవీప్రాంతం కను మరుగు అవుతుందన్నారు. అటవీ భూమిని రక్షించేందుకు గ్రామస్తులు సహకరించాలన్నారు. అక్రమంగా అటవీ ప్రాంతంలో చెట్లను నరికివేసి భూమిని చదును చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విక్రమ్, ఫారెస్టు సిబ్బందినర్స య్య, వాచర్లు ఉన్నారు.

## కొండగట్టు బస్టాండ్ వద్ద

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్యాల/ ప్రభాతవార్త:

కొండగట్టు దిగువ బస్టాండ్ వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసుల తెలిపారు, ఆదివారం ఉదయం గ్రామపంచాయతీ సిబ్బంది శానిటైజేషన్ పనులు నిర్వహిస్తుండగా బస్టాండ్ సమీపంలో భిక్షాటన చేసుకునే 5560 ఏళ్ల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి  శవం ఉన్నట్లు కరోబార్ రాజేశ్వరరావు మల్యాల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో, పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి శవాన్ని జగిత్యాల ఏరియా ఆసుపత్రి మార్చురి గదికి తరలించారు, మృతునికి సంబంధించిన వివరాలు తెలిసినవారు మల్యాల పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు,

## ద్విచక్ర వాహనం ఢీకొని

# మహిళ మృతి

**-మరొకరికి తీవ్ర గాయాలు**

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి, ప్రభాతవార్త : మండలంలోని గుంజపడుగు గ్రామ శివారులో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంజపడుగు గ్రామానికి చెందిన పురాణం లస్మక్క, మోతే పోసవ్వ, మోటం కాంతమ్మలు ఉదయం 4:30 గంటల సమయంలో గుంజపడుగు నుండి జగిత్యాల వెళ్లేందుకు గొల్లపల్లికి నడుచుకుంటూ వెళ్తున్నారు. ఈ క్రమంలో రంగధామునిపల్లి గ్రామానికి చెందిన నర్రా పవన్ ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వెళ్తుండగా, అతివేగంగా మరియు నిరక్ష్యంగా వాహనం నడుపుతూ పురాణం లస్మక్క, మోతే పోసవ్వలను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ లస్మక్క(55) మృతి చెందింది. మరో బాధితురాలు పోసవ్వను మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించి వైద్యం అందిస్తున్నారు.సంఘటన స్థలాన్ని ధర్మపురి సీఐ రామనరసింహారెడ్డి పరిశీలించారు. మృతురాలి కుమారుడు సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

## నిరక్షరాస్యత నిర్మూలనకు సాయంత్రపు పాఠశాలలు :కార్పొరేటర్ సూర్య



గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ సంస్థ పరిధిలోని 41వ డివిజన్‌ను నిరక్షరాస్యత లేని డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కట్టుబడి పనిచేస్తామని సిపిఐ ఫ్లోర్ నాయకుడు, కార్పొరేటర్ మార్కపురి సూర్య తెలిపారు. మహిళల విద్యే



సమాజ అభివృద్ధికి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. డివిజన్‌లో ఉల్లాస్ పథకం కింద నిరక్షరాస్య మహిళలకు అక్షరాస్యత బోధనతో పాటు నిర్వహించిన పరీక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెప్మా సంస్థ అధికారిణి శమంతకమణితో కలిసి మాట్లాడుతూ మహిళలు విద్యను అభ్యసిస్తే ఆ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం ద్వారా నిరక్షరాస్య మహిళలు ఎక్కువ సంఖ్యలో అక్షరాస్యత సాధించాలని సూచించారు. డివిజన్ అభివృద్ధి అంటే కేవలం మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే కాకుండా, నిరక్షరాస్యులకు విద్య అందించడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి చర్యలు కూడా ముఖ్యమని అన్నారు. డివిజన్‌లోని నిరక్షరాస్యుల వివరాలను సేకరించాలని సంబంధిత బాధ్యులకు సూచించిన సూర్య, త్వరలో సాయంత్రపు పాఠశాల ఏర్పాటు చేసి రెండు నెలల పాటు స్వంత ఖర్చులతో మహిళలకు విద్య బోధించేందుకు ముందుకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వర్ణలత, సరోజ, సుశీల, దేవలక్ష్మి, రాధా, ప్రమీల, సురేఖ, కళావతి, లక్ష్మీ, పోచమ్మ, సమ్మక్క, మంజుల పాల్గొన్నారు.

## బసంత్ నగర్‌లో బిజెపి శిక్షణ శిబిరం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అంతర్గాం, పాలకుర్తి మండలాల భారతీయ జనతా పార్టీ ప్రశిక్షణ శిబిరం ఆదివారం బసంత్ నగర్‌లో బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తల్లో సైద్ధాంతిక స్పష్టత, సంస్థాగత బలోపేతం మరియు సేవా



భావాన్ని పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, దీనదయాళ్ ఉపాధ్యాయ గారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రశిక్షణ జిల్లా కన్వీనర్ గొట్టి ముక్కల సురేష్ రెడ్డి, వర్గ ప్రభారి కందుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శనిగరపు రమేష్, అమర గోని ప్రదీప్, వెంకట క్రిష్ణ, పరికిపండ్ల మల్లీశ్వరి, మండల అధ్యక్షులు మెరుగు నరేష్ గౌడ్, బోడ కుంటి సుభాష్ పాల్గొన్నారు. అలాగే బిజెపి నాయకులు తిప్పని రాజకుమార్, సంఘం నగేష్, పూసాల శంకరయ్య, బొడ్డు రాయమల్లు, కండె సాగర్, మేడం రాజు, గోపు రామన్న, గండికోట కుమార్, ఏరుకొండ తిరుపతి, కొమురె లక్ష్మణ్, జక్కుల పద్మ ప్రవీణ్, సాయి గౌడ్, కందుల సత్తయ్య, మాదాసు ఉదయ్, బాలసాని సత్తయ్య, వకుళాభరణం వేణువనిత, వేల్పుల సంపత్, రావుల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అక్షరాస్యులుగా మారినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది



రామగిరి ప్రభాతవార్త

మహిళలు అక్షరాస్యులుగా మారినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఏపిఎం పద్మ అన్నారు. ఆదివారం రామగిరి మండలం లోని అన్ని గ్రామాలలో మహిళా సంఘాల సభ్యులకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు నిర్వహించారు. కల్వచర్ల ,నాగ పెల్లి, జల్లారం, రత్నాపూర్, బేగంపేట, ఆదివారం పేట గ్రామాలలో సర్పంచుల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు ప్రతి ఒక్కరికి చదవడం రాయడం రావాలని, చదువుకు వయస్సుతో సంబంధం లేదని, తమ పేర్లను తామే సొంతంగా రాసుకునేలా ముఖ్యంగా ఆర్థిక లావాదేవీల విషయంలో ఇతరులపై ఆధారపడకుండా ఉండాలంటే అక్షరజ్ఞానం తప్పనిసరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు రేండ్ల శారద కుమారస్వామి, కొండవేణ దివ్య సుధాకర్, పల్లె ప్రతిమ పివి రావు,మంథని చంటి, తాండ్ర యమునా శ్రీనివాస్, ఇల్లందుల సంజీవ్, ఉప సర్పంచ్ లు యాసం సతీష్, రమేష్, సీసీలు శ్రీధర్, శంకర్, సీఏ, శ్రీలక్ష్మి, వివో ఏలు సుజాత, కనక లక్ష్మి స్వప్న, రవళి, సునీత, పద్మ, సుమలత, దేవిక తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ అభివృద్ధిలో భాగస్వాములవుదాం

### ప్రజాసేవలో ఆదర్శంగా నిలుస్తున్న ఐదవ వార్డ్ నెంబర్ శ్రావణ్



మంథని రూరల్ ప్రభాతవార్త :

మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో 5వ వార్డు మెంబర్ జంజర్ల శ్రావణ్ పారిశుధ్య పనుల్లో పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ఆదివారం గ్రామంలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తను, పిచ్చిమొక్కలను తొలగించే కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొన్నారు. కేవలం ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, క్షేత్రస్థాయిలో మల్టీపర్పస్ వర్కర్లతో కలిసి శ్రావణ్ బుట్టలతో చెత్తను ట్రాక్టర్‌లోకి ఎత్తుతూ శ్రమదానం చేశారు. ఒక ప్రజా ప్రతినిధిలా కాకుండా సామాన్యుడిలా కార్మికులతో కలిసి పని చేయడం చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ మన ఖానాపూర్ గ్రామాన్ని ముఖ్యంగా 5వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని పరిశుభ్రత అనేది కేవలం కార్మికుల బాధ్యత మాత్రమే కాదు మనందరి బాధ్యత పారిశుధ్య కార్మికులకు నైతిక మద్దతునిస్తూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ వర్కర్లు గ్రామ యువకులు పాల్గొని పారిశుధ్య పనులను విజయవంతం చేశారు.

## రాజపేట మండలంలో పరీక్షల నిర్వహణ

రాజాపేట మార్చి 29 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ డి ఆర్ డి ఏ పి డి ల సలహాల సూచనల మేరకు ఆదివారం మండలంలో ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా వయోజన విద్య కు సంబంధించిన ఎఫ్ ఎల్ ఎన్ ఏ టి, ఎన్ ఐ ఓ ఎస్ పరీక్షలు నిర్వహించారు. మండలంలో మొత్తం 754 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఏపీఎం బొమ్మ నరహరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, సీసీలు, విప ఓ లు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## రుద్ర మాణిక్యం సంస్మరణ సభ



కోరుట్ల, ప్రభాతవార్త :

స్వేచ్ఛ సాహిత్య సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, విశ్రాంత ఉపాధ్యాయులు రుద్రమాణిక్యం సంస్మరణ సభ స్థానిక సి.ప్రభాకర్ గ్రంథాలయం ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రుద్ర మాణిక్యం చేసిన గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓటరకారి చిన్నరాజన్న, చిలుక రాజలింగం, కవిత పరమేశ్వర్, అశోక్, ప్రసాద్, రాములు, వెంకటేశ్వర్లు, స్వామి, శ్రీనివాస్, గంగమని, రాజబోసు, కుటుంబ సభ్యులు రుద్ర సదాశివ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్కీ బాత్‌ను తిలకించిన బిజెపి నాయకులు



కోరుట్ల, ప్రభాతవార్త :

ప్రధానమంత్రి మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ ప్రత్యక్ష కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గ బిజెపి నాయకులు ఆదివారం తిలకించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ అనూప్ రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెడుతున్న పథకాలతో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారు. ఈ ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ స్వీతి , డాక్టర్ రీతు, బిజెపి నాయకులు అల్లాడి ప్రవీణ్, తిరుమల వాసు, మాడవేనీ నరేష్, సుధవేణి మహేష్, ఉరుమండ్ల చరణ్, మ్యాకల గణేష్, ఎర్ర రాజేందర్, బత్తిని అనుదీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



రామగిరి ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రామగిరి మండలం చందనంపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చెత్తకుండీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో ఉన్న చెత్తను రోడ్డుపై వేయకుండా నేరుగా గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్తకుండీలో వేయాలని సూచించారు. చెత్తను కుండీలో వేయకుండా రోడ్డుపై వేస్తే వారిపై చర్యలు తప్పవని అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రమైనఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దరమే లక్ష్యమని, దీనికి గ్రామ ప్రజలంతా సహకరించాలని కోరారు.

## ఇస్కాన్ భక్తుల హరినామా సంకీర్తన

మెట్‌పల్లి, ప్రభాతవార్త:






విశ్వశాంతి కోసం ఇస్కాన్ మెటుపల్లి ఆధ్వర్యంలో పట్టణంలో ఆదివారం హరినామా సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా హరే కృష్ణ భక్తులు హరే రామ సంకీర్తనలు,భజనలు చేస్తూ సాయికృష్ణ టాకీస్ నుండి ప్రారంభం అయి,పాత బస్టాండ్,కొత్త బస్టాండ్ ప్రధాన రహదారి మీదుగా వెళ్లి..బస్ డిపో వరకు నిర్వహించారు. విశ్వశాంతి కోసం ఈఆధ్యాత్మిక చొరవలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత గా భాగస్వామ్యం అయ్యారని ఇస్కాన్ ప్రముఖులు తెలిపారు. ఈకార్య క్రమంలో హరే కృష్ణభక్తులు పాల్గొన్నారు.

## కళలు, కళా కారులు భగవత్ స్వరూపులు..

.శ్రీమాన్ నంబి నర్సింహా చార్యులు కౌశిక...



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.** కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో స్థానిక దేవిశ్రీ గార్డెన్స్ లో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర కళాశ్రీ ఉగాది పురస్కారాల కార్యక్రమం ఆద్యంతం ఘనంగా నిర్వహించారు. కళలు, కళా కారులు భగవత్ స్వరూపంగా వెలుగొందుతారని ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తారని ప్రముఖ ఆధ్యాత్మిక పండితులు శ్రీమాన్ నంబి నర్సింహా చార్యులు కౌశిక్ అన్నారు. వివిధ రంగాలకు చెందిన విశిష్ట ప్రతిభావంతులైన ప్రముఖులకు కళాశ్రీ ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. యూ ట్యూబ్ ఫేం కోడి శ్రీను, రూప, పోషవ్వ హాస్యవల్లరి, మల్లేష్ ఒగ్గు కథ, గాయకులు అభి, దేవేందర్, కృష్ణవేణి వంగ పాటల విభావరి ప్రేక్షకులను అలరించింది. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశ్రీ గుండేటి రాజు, అయిత అనిత, రుద్రాంగి గోపాల కృష్ణ, టి.వి. సూర్యం, ఎ. వి.ఎన్ రాజు, సంకోజి వెంకట రమణ, మద్దెల సరోజన, ఉజగిరి జమున, లక్కరాజు శ్రీ లక్ష్మీ, కటుకం కవిత, ఓదెల గాంగధర్, పెండెం మహేందర్, గుండేటి బేబి రాణి, బోగ ఉమారాణి, బుర్ర శ్యామల, గెటప్ శ్రీను, శ్రీరామోజ్ సంగీత, సింగం పద్మ, సవిత కంకటి, ముత్యపు భాగ్యలక్ష్మి, రచన, మద్దెల ప్రభాకర్, అమర్నాథ్ రెడ్డి, ఆనంద రావు, కందుకూరి నాగరాజు, బుసారపు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నేడు ప్రజావాణి-గిరివాణి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త.

జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి- గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.ప్రతి సోమవారం ఐటీడీఏ ఏటూరు నాగారంలో నిర్వహించే గిరివాణి కార్యక్రమాన్ని ఈ నెల 30న ప్రత్యేకంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అర్జీలను సమర్పించాలని కలెక్టర్ సూచించారు.అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో పరీక్షలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు నిర్వహించారు. సెల్ఫ్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో నేషనల్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించినట్లు ఏపీఎం శంకర్ తెలిపారు. కాగా ఈ పరీక్షల్లో 882 మంది మహిళలు పరీక్షలు రాసినట్లు ఆయన వివరించారు. రానున్న మరో నాలుగు నెలలు ఇంకా కొంత మంది మహిళలను అక్షరాసులుగా తీర్చిదిద్ది కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. వారితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు పొనకంటి వెంకట్, బాస శ్రావణ్, సీసీలు పురుషోత్తం, సాయందర్, రాజేందర్ తదితర గ్రామాల సర్పంచులు గ్రామ సిఏలు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ బాస శ్రావణ్ కుమార్ ప్రారంభించారు. కోరుట్లపటానికి చెందిన అలేన్ విజన్ సెంటర్ కు చెందిన డాక్టర్ ఎండి షబీర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 50 మంది రోగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే మెరుగైన వైద్యం కోసం జగిత్యాల జిల్లా కేంద్రంలో గల మాతా శిశువు కంటి ఆసుపత్రికి 15 మందిని రిఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముక్కెర సతీష్, వి డి సి చైర్మన్ రాజేశుని భూమన్న, మునిగంటి శ్రీనివాస్, రాజేశుని మధు పాల్గొన్నారు.

## బాధితురాలికి సిఎంఆర్ఎఫ్ ఐదు లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణానికి చెందిన బుర్ర సునీత, నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకునేందుకు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. స్థానిక నాయకులు ఈ విషయాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తెలిపగా, స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 5 లక్షల రూపాయల ఎల్ఓసిని సునీత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి సునీత కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు పేపర్ స్టాఫ్ రిపోర్టర్ రాజేష్, నాయకులు రామకృష్ణ రెడ్డి,నాగరాజు,శ్రీనివాస్ రావు,తడుతరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మెట్‌పల్లి పట్టణ స్లమ్ సమాఖ్యకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



స్త్రీనిధి 13వ సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో నిర్వహించగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యాపార నిర్వహణ, రుణాల తిరిగి చెల్లింపులో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన మెట్ పల్లి మున్సిపల్ పట్టణ సమాఖ్యగా రాష్ట్రవ్యాప్తంగా అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీతక్క, సంబంధిత అధికారుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మెప్మ సహాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, మెప్మా సిఓ సోమిడి శివ కుమార్, సమాఖ్య అధ్యక్షురాలు బబ్బూరి లక్ష్మి, స్త్రీనిధి నిర్వాహకురాలు గంగాజల అవార్డును స్వీకరించారు. ఈ విజయంతో మెట్‌పల్లి మున్సిపల్ పట్టణ సమాఖ్య రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందని అధికారులు తెలిపారు. కాగా మెట్ పల్లి పురపాలక సంఘం పరిధిలో మెప్మా కు అవార్డు రావడం పట్ల మున్సిపల్ అధికారులు మెప్మా సి ఓ సోమిడి శివకుమార్ కు అభినందనలు తెలిపారు.

## శ్రీనిధి లో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిన పురుషోత్తం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఆర్థిక సంవత్సరం 202425 శ్రీనిధి కార్యక్రమాల్లో సెర్ప్ సిబ్బంది సీసీలలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఇబ్రహీంపట్నం ఐకెపి కార్యాలయంలో పనిచేస్తున్న సిసి పురుషోత్తం. మెట్ పల్లి ఐకెపి కార్యాలయంలో సీసీగా పనిచేస్తున్న సమయంలో పురుషోత్తం క్లస్టర్లో శ్రీనిధిలో ఉత్తమ స్థానంలో ఉన్నారు. కాగా గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క, సెట్ సీఈవో దివ్య దేవరాజన్, శ్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, డిప్యూటీ ఎండి శ్రీనాథ్ ఆధ్వర్యంలో శ్రీనిధి 13వ సరస్సు సమావేశం వేదికగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిసి పురుషోత్తమును సత్కరించారు. విధుల్లో ప్రత్యేక శ్రద్ధచూపి ప్రావీణ్యాన్ని చూపెట్టిన పురుషోత్తము అభినందించారు. ఇబ్రహీంపట్నం మండలంలో పలువురు ఆయనను అభినందించారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని పదిమంది లబ్ధిదారులకు ఆదివారం సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. రూ. 3,23,500 చెక్కులను ఆయా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండల శాఖ అధ్యక్షులు గుర్రం రాజా గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ఆజం, ఎల్లరాజు, వంగ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య నాయకులు ఏదుల్, ఎలుక మహేష్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## వాట్సప్ గ్రూప్ లో అనుచిత వ్యాఖ్యలు చేయరాదు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



పోతుగల్ గ్రామవాట్సప్ గ్రూపులో జరుగుతున్న గొడవలను ఉద్దేశించి మండల ఎస్సై గణేష్ ఆదివారం పలుసూచనలు చేశారు. గ్రామాలలో వాట్సప్ గ్రూపులో వ్యక్తిగత విమర్శలు, అవమానకర వ్యాఖ్యలు, రాజకీయ, మత సంబంధిత, అసత్య నవ ాచారాలను, వ్యక్తిగత గొడవలను, గ్రూప్‌లోచర్చించరాదు. వాట్సప్ గ్రూపులో ఏదైనా సంఘటన జరిగితే గ్రూప్అడ్మిన్ కే పూర్తి బాధ్యతలు ఉంటాయి. కాబట్టి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ పోస్ట్ చేసిన గ్రూప్అడ్మిన్, గ్రూపు సభ్యుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై గణేష్ అన్నారు.

## నిరక్షరాస్యత మహిళలకు అమ్మకు అక్షరమాల పరీక్షలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో వుండే నిరక్షరాస్యత మహిళలకు అమ్మకు అక్షరమాల అనే కార్యక్రమాన్ని మండలములోని గూడెం, ఆయా గ్రామాల్లో సర్పంచుల, ఆధ్వర్యములో ఆదివారం అమ్మకు అక్షరమాల అనే పరీక్ష అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మకు అక్షరమాల పరీక్ష కార్యక్రమం కింద 3 నెలల పాటు నిరక్షరాస్యత మహిళలకు పుస్తకాలు అందించి పాఠాలు బోధిస్తారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ తాటిపెల్లి శంకర్, సీసీ పద్మ, వివోఏలు పర్వరములు, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు

## బ్రాహ్మణుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలి

రామగిరి ప్రభాతవార్త

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్ గ్రామ ఆలయ పురోహితుడు వెంకటాచార్యులు, సర్పంచ్ అవమానించారనే మనస్తా పంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించడం పట్ల తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డా. సముద్రాల విజయసారథి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి బ్రాహ్మణుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తేవాలని అన్నారు. ఆదివారం రామగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అల్పసంఖ్యాకులైన బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులు, అవమానాలను అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. వెంకటాచార్యుల వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, ఘటనపై విచారణజరిపి బాధ్యులైన వారిని, సర్పంచ్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఆయన కుటుంబానికి తగిన భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్నవెంకటాచార్యులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండలములోని గూడూరు గ్రామసర్పంచ్ చిటినేని సునీత ఆధ్వర్యములో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. లబ్ది దారులైన ఏదునూరి అంజవ్వ, షేక్ మొహమ్మద్, లకు చెక్కులను అందించారు. అదే విధంగా చికోడ్, తుర్కపల్లి గ్రామాల్లో చెక్కులను అందించారు.

## నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల పరీక్షలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



జిల్లా ఆదేశాల మేరకు మండలములోని ఆయా గ్రామాల్లో వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పరీక్షలు నిర్వహించారు. మండలములోని గ్రామపంచాయతీల్లో అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద మూడు నెలల పాటు పుస్తకాలు అందజేసి, పాఠాలు బోధించారు. గ్రామపంచాయతీల్లో ఆదివారం వయోజన నిరక్షరాస్య మహిళలకు ఐకేపీ అధికారులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. తాళ్లల్లపల్లె గ్రామములో సీసీ ఒళ్లాల వెంకటేశం పర్యవేక్షణలో నిర్వహించిన పరీక్షలో గ్రామ సర్పంచ్ మీసాల కనకరాజు పాల్గొని మాట్లాడుతూ చదువుకు వయస్సు అడ్డుకాదన్నారు. ఈ కార్యక్రమంలోఐకేపీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్ వల్ల ఇల్లు గుల్ల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఆన్లైన్ బెట్టింగ్ ల వల్ల కుటుంబాలు చిన్నాభి న్నమవుతాయాని స్థానిక ఎస్ ఐ అశోక్ సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రారంభ దృష్ట్యా కొందరు బెట్టింగ్ (పందెం) మాయలో పడి తమ జీవితాలు, కుటుంబాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. క్రికెట్‌ను కేవలం క్రీడగా ఆస్వాదించాలని కోరారు. బెట్టింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లు, టెలిగ్రామ్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వచ్చే ఆఫర్లకు మోసపోయి కుటుంబాలను విచ్ఛిన్నం చేయవద్దని తెలిపారు. బెట్టింగ్ వల్ల అప్పుల ఊబి, కుటుంబ విచ్ఛేదం, మానసిక ఒత్తిడి, కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలు కూడా జరుగుతాయన్నారు. యువతకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని కోరారు

## అలయన్స్ క్లబ్ అధ్యక్షునిగా బండారి నర్సయ్య

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల అలయన్స్ క్లబ్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన బండారి నర్సయ్య ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షునిగా గుడిసె ఐలయ్య పీఆర్వో మామిడి రాజేల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా కూనబోయిన బాలరాజు, మీడియా సెల్ ఇంచార్జ్ గా దయ్యాల సురేష్, కోశాధికారిగా బొంగోని సత్యనారాయణ, సలహాదారులుగా మొగిల్ల బాబు, కీసరి కనుకయ్య, సార మల్లేశం, నార్ల లక్ష్మణ్, కొమ్మెర శ్రీనివాస్, దొంతి స్వామి, అంతటి తిరుపతి, ఇంచార్జులు ఎర్రోజు మహేందర్, సుంకపాక రవి, బండారి మాధవి, కూనబోయిన భాగ్యలక్ష్మి ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు పడతానని తెలిపారు

# సిరిసిల్ల వార్త

## బిల్ల సతీష్ కుమార్ కు ఉగాది మహానంది పురస్కారం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని రేపాక గ్రామానికి చెందిన బిల్ల సతీష్ కుమార్ కు ఉగాది మహానంది జాతీయ పురస్కారం లభించింది. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ లోతెలుగు వెలుగు సాహిత్య వేదిక తరపున ఉగాది మహానంది జాతీయ పురస్కారాన్ని బ్రతుకమ్మ తల్లి గ్రంథకర్త డాక్టర్ వంగాల శాంతి కృష్ణ, ప్రముఖ సినీ హాస్యనటుడు ఆర్ ఎస్ నందా, సినీ నటి గుంటుక రాధిక ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సాయుధ పోరాట వనిత చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ల మీద చైతన్య గీతాలు రాసినందుకు సాహిత్య సేవా రంగంలోఈ ఉగాది మహానంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలోతెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ యూత్ అధ్యక్షులు అద్దంకి నాగరాజు, తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చార్యులు పాల్గొన్నారు. ఈ పురస్కారాన్ని అందుకున్న బిర్లా సతీష్ కుమార్ ను గ్రామస్తులు, మిత్రులు, సాహితీవేత్తలు అభినందించారు.

## నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

ముస్తాబాద్ ప్రభాతవార్త:



ముస్తాబాద్ పట్టణములో గల ప్రజలు అల్పవిద్యుత్ వలన ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మండలసెస్ డైరెక్టర్ అంజిరెడ్డి మండల కేంద్రంలో రత్నాలకుంట వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో గల 33/11 కెవి విద్యుత్ సామర్థం ట్రాన్స్ఫార్మర్ పక్కనే అంతే సామర్థం గల 5లీతి కోటి రూపాయల విలువ చేసే అదనపు ట్రాన్స్ఫార్మర్ ను అమర్చారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి మాట్లాడుతూ దీనితో నేటి నుంచి మండలప్రజలకు విద్యుత్ కొరతతో కష్టాలు తప్పినట్లె అని అంజిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బో బొంపెల్లి సురేందర్ రావు, రమేష్, హెల్పర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుకు అదనపు లైను వేయకూడదని గ్రామస్తుల వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని కందికట్కూర్ గ్రామ శివారులో నున్న కీసరి కనకయ్య రైస్ మిల్లు కోసం 24 గంటల ఎక్స్ ప్రెస్ విద్యుత్ లైన్ వేయకూడదని గ్రామస్తులు ఆదివారం ఏ ఈ నగేష్ కు వినతిపత్రం అందించారు. విద్యుత్ లైన్ వేయడం వల్ల గ్రామములోఉన్న ఇండ్లకు ఇబ్బంది ఏర్పడుతుందనే ఉద్దేశముతో గ్రామ సర్పంచ్ కి విన్నవించగా గ్రామస్తులు ఏ ఈ నగేష్ కి అందించారు. కాగా ఏ ఈ నగేష్ ను వివరణ కోరగా విద్యుత్ లైన్ వల్ల గ్రామానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు రావు, ఉప సర్పంచ్ అజయ్, మాజీ ఎంపీటీసీ కిషోర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# వెల్దుర్తి-గొల్లపల్లె సరిహద్దు సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం

## ◆ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ పరిధిలోని వెల్దుర్తి గొల్లపల్లె గ్రామాల మధ్య నెలకొన్న సరిహద్దు వివాదాన్ని త్వరితగతిన పరిష్కరించి, గ్రామస్థులకు న్యాయం చేస్తామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. ఆదివారం జగిత్యాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెల్దుర్తి, గొల్లపల్లె గ్రామాలకు చెందిన సర్పంచులు, స్థానిక నాయకులు ప్రజలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెల్దుర్తి, గొల్లపల్లె గ్రామ శివారులో ఉన్న వంజరి పల్లె స్థలం హద్దు విషయంలో గత కొంతకాలంగా నెలకొన్న సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సరిహద్దు విషయంలో స్పష్టత లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతూ వారు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. గ్రామస్థుల విన్నపంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్, వెనువెంటనే రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో



మాట్లాడారు. ఉమ్మడిగా సర్వే నిర్వహించి, నిబంధనల ప్రకారం సరిహద్దు వివాదాన్ని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెండు గ్రామాల ప్రజల మధ్య సయోధ్య కుదిర్చేలా, ఎవరికీ అన్యాయం జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి, గొల్లపల్లె గ్రామ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యంను వెంటనే అమలు చేయాలి

## -తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యంను బీడీ యజమానులు వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు కోరారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ని బీడీ కార్మిక సంఘం ఏఐటీయూసీ కార్యాలయంలో మాట్లాడుతూ 1994 సంవత్సరంలో బీడీ కార్మికుల ఐక్య పోరాటం చేసి కరువు బత్యాన్ని అమలు చేయాలని ఒప్పందం కుదిరిందన్నారు. ప్రతి ఏడాదికి ఒకసారి వీడి యజమాన్యాలు అమలు చేస్తున్నారు 20 25 జనవరి నెల నుండి డిసెంబర్ 31 వరకు వినిమయ ధరల సూచిక ప్రకారం 1913 పాయింట్ల నుండి 1968 పాయింట్లు కు పెరిగిందన్నారు. అనగా 55 పాయింట్లు అవుతుంది ఒక పాయింట్ కు పది పైసల చొప్పున 5 రూపాయల 50 పైసలు అదనంగా పెరుగుతుందని ఆయన తెలిపారు. దీని ప్రకారం గత సంవత్సర కూలి వీడిఏ ఇతర బెనిఫిట్ ను కలుపుకొని బీడీ కార్మికులకు ఒక వెయ్యి బీడీలు చుట్టినందుకు రూ. 268 రూపాయల 31 పైసా చెల్లించవలసి ఉంటుందన్నారు. అలాగే నెలసరి ఉద్యోగులకు బీడీ చాటల్ వాళ్ళ బీడీ ప్యాకర్స్ కు ప్రతి నెల వేతనంతో 165 రూపాయలు కరువు భత్యం కలుపుకొని చెల్లించబడుతుందన్నారు. వెంటనే అమలు చేయాలని బీడీ యజమానులకు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చే న్న విశ్వనాథం సహాయ కార్యదర్శులు కొక్కుల శాంత, మునుగూరి హనుమంతు, వెన్న మహేశ్, జిల్లా కోశాధికారి ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, మాడిశెట్టి కిరణ్ కుమార్, భూమేశ్వర్, రజాక్, ధర్మయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షర వెలుగుల దిశగా మహిళల అడుగులు

## -అమ్మకు అక్షరమాల పరీక్షలకు విశేష స్పందన





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లాలో నిరక్షరాస్యతను రూపుమాపేందుకు మెప్మా, వయోజన విద్యా శాఖ సంయుక్తంగా చేపట్టిన అమ్మకు అక్షరమాలఖి కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో ఉన్న మహిళా సంఘం సభ్యులకు కేంద్ర ప్రభుత్వ ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐదు మున్సిపాలిటీల్లో నిర్వహించిన ఈ పరీక్షలకు సుమారు 900 మంది మహిళలు ఎంతో ఉత్సాహంతో హాజరయ్యారు. వయసుతో సంబంధం లేకుండా, చదువుకోవాలనే పట్టుదలతో మహిళలు పరీక్షా కేంద్రాలకు తరలివచ్చారు. మెప్మా ద్వారా వాలంటీర్లను నియమించి, మహిళా సంఘాల్లోని నిరక్షరాస్యులను గుర్తించి వారికి గత కొన్ని నెలలుగా చదవడం, రాయడం నేర్పించారు. ఈ శిక్షణ అనంతరం వారి సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు వయోజన విద్యా శాఖ ఈ మూల్యాంకన పరీక్షను చేపట్టింది. చదువు పట్ల తమకున్న ఆసక్తిని గుర్తించి, తమను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌కి పరీక్షలు రాసిన మహిళలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఒకప్పుడు సంతకం పెట్టడానికే ఇబ్బంది పడేవాళ్లం, ఇప్పుడు సొంతంగా పేర్లు రాసుకోగలుగుతున్నాం అని పలువురు అభ్యాసకులు ఆనందం వ్యక్తం చేశారు. ఖిఉల్లాస్ఖి పథకం ద్వారా 15 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులకు కేవలం అక్షరాలే కాకుండా, ప్రాథమిక గణితం, డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలంగాణ మెప్మా, వయోజన విద్యా శాఖ అధికారుల పర్యవేక్షణలో ఈ పరీక్షా ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని అక్షరాస్యత సాధించిన మహిళలకు త్వరలోనే ధృవీకరణ పత్రాలు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# రమణయ్య మరణం తీరని లోటు

## -మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జై శెట్టి రమణయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం పరామర్శించారుజగిత్యాల పట్టణంలోని చరిత్ర కారులు జై శెట్టి రమణయ్య కుటుంబ సభ్యులను మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారురమణయ్య తో తన అనుబంధాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు. రమణయ్య భౌతికంగా దూరమైన ఆయన వెలికి తీసిన చరిత్ర చిర స్థాయిగా నిలిచిపో తుందినిత్యం నూతన



అంశాలు నేర్చుకుంటూ జీవితమంతా విద్యార్థిగా ఉన్నారని అన్నారు. రమణయ్య క్రమశిక్షణ, సమాజ హితం కోసం తాపత్రయపడే తత్వం అందరికీ ఆదర్శప్రాయం. ఉపాధ్యాయుడిగా, చరిత్ర కారుడిగా వేలాది మందికి దిక్సూచిగా నిలిచారని, ఆయన సేవలను స్మరించారు.

జగిత్యాల వార్త



# రాజ్యాంగ రక్షణ అందరి కర్తవ్యం కావాలి

## టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



రాజ్యాంగ రక్షణ అందరి కర్తవ్యం కావాలని టీ బీసీ జేఏ సీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని తహసీల్ చౌరస్తా లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు, దిక్కీ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల శ్యాం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహంకు పూల మాలలు సమర్పించి స్మరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా హాజరైన హరి అశోక్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంబేద్కర్ ఆశయాలు, సూక్తులు రాజ్యాంగ రక్షణ అంశాలపై మాట్లాడారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం ఆత్మ లాంటిదన్నారు. నీచ రాజకీయాలను నిరోదించేందుకు, ప్రజాస్వామ్య పాలన సజా వుగా కొనసాగేందుకు అన్ని పార్టీలు, మేధావులు, ప్రజా సంఘాలు రాజకీయాలకతీ తంగా ఐక్యంగా పోరాడాలని సూచించారు. అంబేద్కర్ ఫోటోను భారత కరెన్సీ నోట్ల పై ముద్రించాలని అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంట్ లో ఆమోదానికి కేంద్రం పై ఒత్తిడి తేవాలని, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వంకు పంపాలని కోరారు. కో ఆర్డినేటర్ నల్ల శ్యాం మాట్లాడుతూ ఆధునిక భారత దేశానికి రాజ్యాంగం ను అందించి సామాజిక న్యాయం, సమానత్వం, ప్రాథమిక హక్కులను కల్పించి న అంబేద్కర్ ఆశయాల సాధనకు అన్ని వర్గాలు కృషి చేయాలనే సంకల్పం తో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న కార్యక్రమం లో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమం లో కార్యక్రమ బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏ సి జిల్లా అధ్యక్షులు మానాల కిషన్, మట్టిపూలు ఎడిటర్ తక్కళ్ల దేవయ్య, దళిత క్రిస్టియన్ నేత ఆనంద్ ప్రవీణ్ కుమార్, టీ బిసీ మహిళా సంఘాల జిల్లా అధ్యక్షురాలు గంగము జలజ ,కార్యదర్శి బక్కశెట్టి లక్ష్మి, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ నాయకులు గౌరి శెట్టి విశ్వనాతం, పి. అశోక్ రావు, పి. సి. హన్మంత్ రెడ్డి, ఎం. డి. యాకూబ్, ఎం. డి. ఇక్బల్, యాకూబ్ హుస్సేన్, జాఫర్,, వివిధ సంఘాల ప్రతినిధులు కంటే అంజయ్య, పులి గోవర్ధన్, దాసరి లచ్చయ్య, రుద్ర మనోహర్, దుర్గం మోహన్, బొల్లం ప్రభాకర్, రాగం రమేష్, సంకె మహేష్, సుంకరి పెళ్ళి అశోక్, సుంకే కిష్టయ్య, దుమాల గంగాధర్, పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రాయికల్ ప్రభాతవార్త:** రాయికల్ పట్టణ కేంద్రంలోని అంగడి బజార్ లోని తెలుగుదేశం పార్టీ జెండా వద్ద ఆదివారం టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండాను ఎగర వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ సోమనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవం, అభ్యున్నతి కోసం పుట్టింది తెలుగుదేశం పార్టీ అని, “సమాజమే దేవాలయంప్రజలే దేవుళ్ళు“నినదించిన విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తితో తరతరాల తెలుగువారి ఆకాంక్షలకు ప్రతిరూపమన్నారు. టిడిపి ఆవిర్భావ దినోత్సవం అంటే తెలుగువారి ఇంటి పండగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోర గణేష్, మహమ్మద్ సాయాబు హుస్సేన్, బొల్లారపు రాజేశం, కల్లెడ రాజరెడ్డి, ఎండి మునీర్ తదితరులు పాల్గొన్నారు






# ప్రజలు వ్యతిరేకించే డంపింగ్ యార్డ్ వద్దు

## -- స్థానికుల డిమాండ్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ప్రజలు వ్యతిరేకించే డంపింగ్ యార్డ్ హుజురాబాద్ పట్టణ శివారులో సిర్సపల్లి గ్రామ సరిహద్దు ప్రాంతంలో వద్దని ప్రజలు చేస్తున్న నిరసన దీక్ష ఏడవ రోజుకు చేరుకుంది. ఆదివారం 12వ వార్డ్ కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు ఆధ్వర్యంలో 12వ వార్డు ప్రజలు నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గుట్టు చప్పుడు కాకుండా టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించాలనే పాలకుల వైఖరి పై గత వారం రోజులుగా వివిధ వర్గాల వారు చేస్తున్న నిరసనలు హోరెత్తుతున్నా, ప్రభుత్వంలో కనీస చలనం లేకపోవడంతో ఇదేమి ప్రజా ప్రభుత్వ పాలన అని వారు ప్రశ్నించారు. ఇక్కడ నెలకొల్పే డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని గొప్పలు చెప్పే పాలకులు విద్యుత్ ప్లాంట్ నుంచి వెలువడే నీళ్ళు భూమిలోకి ఇనికి సాగుకు పనికి రాకుండా, పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రజలకు, పశువులకు, మత్స్య కార్మికులకు ప్రాణాంతకంగా తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. వాతావరణంలోనే ఎన్నటికి నశించని విష పదార్థాలు వెలువడి పాడి పంటల దిగుబడి తగ్గి అన్నదాతలు తీవ్ర స్థాయిలో నష్టపోతారని, ప్రజలకు, పశువులకు క్యాన్సర్ సోకి మనిషి ఆరోగ్యం దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని, గర్భిణీ స్త్రీలకు డెలివరీ సమస్యలు తలెత్తి హుజురాబాద్ ప్రాంతమే కాకుండా జనవాలు ఆగి పోతాయని, తల్లి పాలు, ఆవు పాలు విషమై, కలుషితమై భవిష్యత్ తరాల వారు వలస పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. హుజురాబాద్ ప్రాంతమే కాకుండా సమీప 4 జిల్లాల వరకు ఈ ప్రాజెక్టు ప్రభావం ఉంటుందని తెలిపారు. అధికారులు, పాలకులు మభ్య పెట్టే ప్రయత్నాలు మానుకొని, ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా చేపట్టే ఇట్టి డంపింగ్ యార్డ్ ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపి వేయాలని అన్నారు. ఈ దీక్షలో నాగార్జున డైరీ చైర్మన్ పుల్లూరి ప్రభాకర్ రావు, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, కౌన్సిలర్ బండ సింధూజ, అసిస్టెంట్ ప్రొఫెసర్ కిషన్ రావు, సర్పంచ్ పోల్సాని రామారావు, జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సుధాకర్ రావు, తాళ్ళపల్లి రమేష్, ఆర్టీసీ ఉద్యోగులు, వివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రైతు ప్రజా సంఘాల జేఏసి జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు సంఘీభావం ప్రకటించారు.



# ఘనంగా గజ్జె పూజ

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:**

నేటి అధునిక కాలంలో తెలుగు సంస్కృతిని, శాస్త్రీయ, జానపద నృత్య కళలను కాపాడుకోవల్సిన భాధ్యత అందరి పై ఉందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం భగత్ నగర్ హరిహర అయ్యప్ప దేవాలయంలో కార్పోరేటర్, నృత్య కళాకారిణి చొప్పరి జయశ్రీ ఆద్వర్యంలో నాట్య శిక్షణ పొందిన విద్యార్థులకు గజ్జ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నటరాజ స్వామీకి జ్యోతి ప్రజ్వలన చేసి గజ్జె పూజను ప్రారంభించారు. ఈ సంధర్భంగా మేయర్ మాట్లాడుతూ శాస్త్రీయ నాట్య కళలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాన్ని చాటి చెప్పెవి లలిత కళలని అన్నారు. సంగీత లయకు అనుగుణంగా శరీర కదలికలతో భావాలను, కథలను వ్యక్త పరిచే అద్భుతమైన ప్రదర్శన నాట్య కళ అన్నారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం మానసిక ఉల్లాసం భావోద్వేగ వ్యక్తీకరణ, సంస్కృతిని తెలియజేయడంలో లలిత కళలు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. భరతనాట్యం, కథక్, కూచిపూడి, కథాకళి లాంటి శాస్త్రీయ నృత్యాలను కాపాడుకోవాలని అన్నారు. ప్రాచీన కాలం నుండే నాట్య కళలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని నేటి ఆధునిక కాలంలో కూడ నాట్య కళలకు ప్రాధాన్యత లబిస్తుందంటే జయశ్రీ లాంటి కళాకారుల కృషి ఫలితమే అన్నారు. శాస్త్రీయ నృత్యం నేర్చుకున్న విద్యార్థినిలు తొలి ప్రదర్శన కు ముందు నటరాజ స్వామీ వద్ద గజ్జె పూజ చేసి గురువు, నాట్య కళాకారిణి చొప్పరి జయశ్రీ ఆశీర్వాదం తీస్కున్నారు. లలిత కళలో శిక్షణ పొందిన విద్యార్థినిలను మేయర్, డిప్యూటీ మేయర్లు అభినందించారు. అనంతరం నృత్య విద్యార్థుల నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ చొప్పరి జయశ్రీ, వేణు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పారమిత విద్యార్థికి కాంస్య పతకం

**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:**

స్థానిక పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కె.విఘ్నేష్ 7వ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో 80 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. మార్చ్ 22 నుండి 24 వరకు హైదరాబాద్ లో రాష్ట్ర బాక్సింగ్ క్రీడా సమాఖ్య అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద్ రావు బాక్సింగ్ కోచ్ ఎ. రామకృష్ణ, విద్యార్థి విఘ్నేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం. ప్రసాద రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత తదితరులు అభినంధించారు



# హుజురాబాద్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

దళిత ఎమ్మెల్యే పట్ల కౌశిక్ రెడ్డి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దళితుల పట్ల ఎమ్మెల్యే చిన్నచూపు చూడడం సరికాదని, ఆయన దళితుల పట్ల ఉన్న వైఖరిని మార్చుకోవాలని అన్నారు. ఎంతో అనుభవం ఉన్న కడియం శ్రీహరి పట్ల అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్, నాయకులు సందమల్ల నరేష్, సందమల్ల బాబు, చిట్యాల రేవంత్, కందుల సందీప్, రేణికుంట్ల సందీప్, నాగమణి, కోయల్కార్ సమన్, కెఆర్ గౌడ్, రవితేజ, తిరుమల్, అజిత్, కొండ్ర అనిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధార్థ పాఠశాలలో చదరంగం పోటీలు

**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:**

స్థానిక భగత్‌నగర్ సిద్ధార్థ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన చదరంగం పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాలల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ చదరంగం ఆట విద్యార్థుల మానసిక వికాసానికి ఎంతో దోహదపడుతుందని, ఇది ఏకాగ్రతను పెంచడమే కాకుండా నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి మేధో క్రీడల వైపు ప్రోత్సహించాలని సూచించారు. కరీంనగర్‌కు చెందిన పలువురు విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో చదరంగంలో రాణిస్తున్నారని, అలాంటి ప్రతిభను వెలికితీయడంలో స్థానిక అకాడమీలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు కంకటి కనకయ్య, సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్‌లను అభినందించారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వివిధ చెస్ సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ డివిజన్ యూత్ ప్రెసిడెంట్ దీపక్ కు సన్మానం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త**

కరీంనగర్ 8వ డివిజన్ అలుగునూర్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గట్టేపల్లి దీపక్ కుమార్ ను మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్ కుమార్ సన్మానించారు. బీ ఆర్ఎస్ కార్పొరేటర్ అభ్యర్థి కాల్వ మల్లేశం గెలుపుకు కృషి చేసిన దీపక్ కుమార్ ను ఆదివారం తవ నివాసంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, జక్కుల నాగరాజు తదితరులు ఉన్నారు



# అపి రోటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 12 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు.అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్, రామకృష్ణ రెడ్డి,శ్రీనివాస్ రావు,నాగరాజు,ఆసుపత్రి సిబ్బంది,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు చిటికెన వేణు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

కరీంనగర్లోని ఫిలిం భవన్ లో జరిగిన తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితి సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా జాతీయ ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వాహకులు సకల కళా రత్న యాదగిరి గౌడ్ చైర్మన్ ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక ఉగాది పురస్కారాల్లో భాగంగా ఇల్లంతకుంట మండల




కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ సిహెచ్. వేణు ప్రతిష్టాత్మక తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార అవార్డు అందుకున్నారు. జమ్మికుంట ఇల్లంతకుంట మండలాల్లో వీరు చేసినటువంటి విద్యా రంగానికి, పాఠశాలలో చేసినటువంటి సేవలకు గుర్తింపుగా ఇట్టి ప్రతిష్టాత్మక తెలుగు వెలుగు ఉగాది పురస్కారం నంది అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు గూట్ల రాజ మల్లయ్య ,సామాజికవేత్త సహాయ సలహాదారు తెలుగు వెలుగు సాహితీ వేదిక ముఖ్య అతిథులు శాంతి కృష్ణ ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత పాల్గొన్నారు . తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార అవార్డు అందుకున్న సిహెచ్. వేణుని ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల ప్రధానోపాధ్యాయులు, తస్మీన్ నజ్జీమ్ ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ దార సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు కే.జయప్రకాష్, కే.సత్యం, ఎం.సమిరెడ్డి, జి.అన్నపూర్ణ, ఏ.సురేష్, రామకృష్ణ, కే.శంకర్,రాధిక రాణి, ఎం. ఐలయ్య, డి. ఉమాదేవి,యు. లక్ష్మణాచారి,డి. పరమేష్, వనిత, స్రవంతి అభినందించారు.

## కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్...

### -- నిజం బయటపెట్టాల్సిందే

### -- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

దళితుల పక్షపాతి, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలు అత్యంత ఖండనీయమని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మండిపడ్డారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడే నాయకుడిని, రాజకీయంగా దెబ్బతీయడానికే కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఆయన విమర్శించారు.

**-- అసలు వివాదం పక్కదారి పట్టించేందుకే....**

అసెంబ్లీలో రాఘవ కన్‌స్ట్రక్షన్ మైనింగ్ వ్యవహారంపై బిఆర్ఎస్ పార్టీ హౌస్ కమిటీని డిమాండ్ చేయడంతో, ఆ ప్రధానాంశం నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ నేతలు కొత్త డ్రామాకు తెరలేపారని ప్రశాంత్ కుమార్ ఆరోపించారు. కడియం శ్రీహరి పై కౌశిక్ రెడ్డి అనని మాటలను అన్నట్టుగా చిత్రీకరించడం వెనుక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు.

**-- దళిత వ్యతిరేక వైఖరి బయటపడింది...**

కౌశిక్ రెడ్డికి దళితులపై ఉన్న ప్రేమ అందరికీ తెలిసిందేనని, ఆయన వెంటే ఎంతో మంది దళిత సోదరులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. దళితుల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేసే నాయకుడిని టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన దళిత వ్యతిరేక నైజాన్ని మరోసారి బయటపెట్టుకుంది అని ధ్వజమెత్తారు. కౌశిక్ రెడ్డి తప్పుడు వ్యాఖ్యలు చేశారని ప్రచారం చేస్తున్న ప్రభుత్వం, ధైర్యముంటే వెంటనే ఆనాటి అసెంబ్లీ వీడియోలను బహిర్గతం చేయాలని, కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, నిజం బయటపడితే ప్రభుత్వ వైఫల్యం స్పష్టమవుతుందని పేర్కొన్నారు. దళితుల గౌరవం కోసం, వారి హక్కుల కోసం కౌశిక్ రెడ్డి గళం ఎప్పటికీ వినిపిస్తూనే ఉంటుందని, ప్రజల మద్దతు ఆయనకు ఎప్పుడూ ఉంటుందని ప్రశాంత్ కుమార్ స్పష్టం చేశారు.



## శ్రీనివాస్,రాజ్ కుమార్ లకుతెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డు అందజేత..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి







ఏబూసి శ్రీనివాస్, జమ్మికుంట పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు టంగుటూరి రాజకుమార్ లు తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ ప్రతిష్టాత్మకమైన నంది అవార్డును అందుకున్నారు. సామాజిక, పత్రిక సేవా రంగంలో చేసిన కృషికి తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు జాతీయ ఉ గాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు 2026 సంవత్సరంలో భాగంగా తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డును ఆదివారం కరీంనగర్ లోని ఫిలిం భవన్ లో సకల కళారత్న , ఉగాది పురస్కారాల చైర్మన్ యాదగిరి గౌడ్, ముఖ్యఅతిథి శాంతి కృష్ణ ఆచార్య, ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నందం చేతుల మీదుగా అందు కున్నారు. జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం కరీంనగర్ పట్టణంలోని ఫిల్మ్ భవన్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు , సామాజికవేత్త ,సహాయ సలహాదారు గూట్ల రాజ మల్లయ్య, తెలుగు వెలుగు సాహితీ వేదిక ముఖ్య అతిథులు, ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ సినీనటి గుంటుక రాధిక,కిరణ్ కుమార్ ,అద్దంకి నాగరాజు ,వంగల శాంతి కృష్ణ, ఆచార్య పోలోజు రాజ్ కుమార్, పొడిచెట్టి విష్ణువర్ధన్ పాల్గొన్నారు

## గుండె పోటుతో మృతి చెందిన నేరేళ్ల రంజిత్ కు ఘన నివాళి.....

### బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన నేరేళ్ల రంజిత్ కుమార్ (32) ఆదివారం ఉదయం గుండె పోటుతో మృతి చెందగా మృతుని పార్థీవ దేహానికి పూలమాలవేసి ఘ్ననగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఎస్పీ హుజురాబాద్ అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో నేరెళ్ల రంజిత్ కుమార్ మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అని, మృతిని ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే, ఎంపీ కాంటెస్టెడ్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, గంగారపు ప్రశాంత్,



గంగారపు తిరుపతి, అంబాల చంద్రయ్య, అంబాల రామ్మూర్తి, గంగారపు వెంకటేష్ (అన్నమయ్య) ప్రవీణ్, సురేష్ , యం.డి.రహ్మాన్ పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## జాతీయ సార్వత్రిక విద్యాలయం నిర్వహించిన సక్షరతా పరీక్షలకు 1802 మంది హాజరు..

### జమ్మికుంటలో పరీక్ష రాసిన మున్సిపల్ కౌన్సిలర్ రాధ..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వయోజన విద్య శాఖ 2018 మార్చిలో పరీక్షలు నిర్వహించగా గత తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎక్కడ వయోజన విద్య కార్యక్రమం నిర్వహించలేదు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్షరాస్యులైన వయోజనులు 1860 సంవత్సరాల వారిని



గుర్తించి జాతీయ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల పరిధిలో నిరక్షరాస్యులైన వయోజనులకు 3నెలల పాటు అక్షర అభ్యాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో 3870 మంది శిక్షణ పొందగా, హుజూరాబాద్ లో 1500 మంది శిక్షణ పొందారు. ఆదివారం నిర్వహించిన ఉల్లాస్ నవభారత సాక్షారతా పరీక్షల కార్యక్రమానికి రెండు మున్సిపాలిటీ పరిధిలో 1802 మంది హాజరై పరీక్షలు రాసారు. జమ్మికుంటలో 28 పరీక్ష కేంద్రాలు, హుజూరాబాద్ లో 27 పరీక్ష కేంద్రాలు అధికారులు ఏర్పాటు చేశారు. జమ్మికుంటలోని అంబేద్కర్ కాలనీ సెంటర్ లో అమ్మమ్మ ఇమ్మడి పద్మ హాజరై పరీక్ష రాస్తుండగా మెప్మా నిర్వహణ ఇన్విజిలేటర్ తో పాటు పద్మ మనమవరాలు (బిడ్డ కూతురు) మొలుగూరి నిత్య ఇన్విజిలేటర్ గా పరీక్ష కేంద్రంలో నడియాడడం కొసమెరుపు. ఈ కేంద్రంలో జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్ గా కొత్త గెలుపొందిన 22 వ వార్డు కాన్సిలర్ మంద రాధ పరీక్ష రాసి అందరికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు డీఎంసీ శ్రీవాణి, ఇంచార్జి టీఎంసీ మల్లీశ్వరిలతో పలువురు పాల్గొన్నారు.

## సీనియర్ దళిత ఎమ్మెల్యే పట్ల.. కౌశిక్ రెడ్డి తీరు సిగ్గుచేటు..

### వెంటనే క్షమాపణ చెప్పాలి.. కాంగ్రెస్ నేత ప్రణవ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

దళితుల పట్ల కౌశిక్ రెడ్డి వివక్ష చూపెట్టడం తగదని, నాలుగు దశాబ్దాల పాటు రాజకీయ ప్రస్థానంలో ఉన్న సీనియర్ నాయకుడు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల శాసన సభ వేదికగా కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు అసభ్యకరమని, దీనిపై వెంటనే కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ నేత ప్రణవ్ ఒక ప్రకటనలో కౌశిక్ రెడ్డి తీరుపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ప్రణవ్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి దళితులపై దుర్భాషలాడడం ఇదేం కొత్త కాదని, గతంలో కూడా ఇలాంటి రకమైన ప్రవర్తన పలుమార్లు కొనసా గించాడని తాజాగా ఆదివారం అసెంబ్లీ సాక్షి గా కౌశిక్ రెడ్డి సీనియర్ దళిత ఎమ్మెల్యే పట్ల ప్రవర్తించిన తీరు సిగ్గుచేటని, ఇలాంటివి రాజకీయాల్లో మం చివి కాదని ప్రణవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు గల్లీలో పరువు తీస్తే తన పిచ్చి వల్ల హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల పరువు అసెంబ్లీ సాక్షి గా తీస్తున్నాడని ప్రణవ్ కౌశిక్ రెడ్డి తీరుపై మండిపడ్డారు. వెంటనే కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో కౌశిక్ రెడ్డి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన డిమాండ్ చేశారు.



# అక్షరాస్యత ద్వారా మహిళా సాధికారత లక్ష్యం

## -మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

మహిళల సాధికారతకు అక్షరాస్యతే ప్రధాన ఆయుధమని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా"అమ్మకు అక్షరమాల" కార్యక్రమాన్ని సుల్తానాబాద్ పట్టణంలోని అన్ని వార్డుల ప్రభుత్వ పాఠశాలల్లో మున్సిపల్ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులైన స్వయం సహాయ సంఘ సభ్యులకు అక్షరాస్యతపై ప్రాథమిక బోధన అందించారు. పట్టణంలోని అన్ని వార్డుల నుంచి మొత్తం 148 మంది స్వయం సహాయ సంఘ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిరుదు రాధాకృష్ణ మాట్లాడుతూ మహిళల్లో అక్షరాస్యత పెంపొందించడం సమాజ అభివృద్ధికి కీలకమని అన్నారు. చదువు ద్వారా మహిళలు తమ హక్కులు తెలుసుకుని, స్వయం సమర్థులుగా ఎదిగి కుటుంబం, సమాజంలో ముఖ్య పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు మహిళల్లో చైతన్యం



పెంచి, సాధికారత దిశగా ముందుకు తీసుకెళ్తాయని ఆయన తెలిపారు. వారికి అక్షరాల పరిచయం, చదవడం, వ్రాయడం వంటి ప్రాథమిక నైపుణ్యాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఈర్ల స్వరూప, గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత, గరిగె శోభారాణి, బాకం సాయి కిరణ్, వరప్రదీప్ ఊట్ల, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరిశెట్టి శ్రావణి, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజులతో పాటు మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక

# తెలుగుదేశం పార్టీ

## -టీడీపీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయం వద్ద పార్టీ పతాకా విష్కరణ చేసి, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ పేదలకు భరోసాగా నందమూరి తారకరామారావు ఆలోచనల్లోంచి పుట్టిన పార్టీ ఆనాటి నుండి నేటి వరకు దిగ్విజయంగా పేదల పక్షాన నిలబడుతుందని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నినదించిన ఎన్టీఆర్ స్ఫూర్తితోనే బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ గుర్తింపు వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ప్రపంచంలో తెలుగువారిని నంబర్ 1గా చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కొల్ల కిషన్ రావు, మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళి, పెరిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రామగుండంలో కరాటే విద్యార్థులకు బెల్టుల ప్రదానం

ఎన్టిపిసి ,ప్రభాతవార్త:





రామగుండం ప్రాంతంలో కరాటే విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమంగా విక్టరీ షోటోకన్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా బెల్టుల ప్రదానోత్సవం నిర్వహించారు. రామగుండం, ఎన్టీపీసీ, గోదావరిఖని ప్రాంతాలకు చెందిన సుమారు 160 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఉదయం నుంచే నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. క్రమశిక్షణ, సాధన, నైపుణ్యాలను పరిశీలించి అర్హత సాధించిన విద్యార్థులకు తగిన స్థాయి బెల్టులను నిర్ణయించారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి బెల్టులు, ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విక్టరీ షోటోకన్ కరాటే సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ముఖ్య పరీక్షాధికారి రంగు మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ, కరాటే ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం కూడా పెరుగుతుందని తెలిపారు. చిన్నారులు క్రమశిక్షణతో సాధన చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీఎస్‌కేఏఐ అధ్యక్షుడు కోమాకుల సదాశివుడు, టి ఎస్ కె డి ఏ రాష్ట్ర కార్యదర్శి మల్యాల రామస్వామి, 30వ డివిజన్ కార్పొరేటర్ ఆసిఫ్ పాషా, 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపల్లి విజయ మల్లేష్, 32వ డివిజన్ కార్పొరేటర్ మమతా కుమారస్వామి హాజరై విద్యార్థులను అభినందించారు. అలాగే ఎన్టీపీసీ పోలీసు ఉపాధికారి ఉదయ్, ప్రత్యేక శాఖ ఉపాధికారి రామకృష్ణ, వైద్యులు గోపికాంత్, నిర్మాణ రంగానికి చెందిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు. కరాటే గురువులు ఒడ్డెపల్లి సురేష్, బోయపోతు రాము, ముక్కెర చంద్రశేఖర్, చెట్టి రమేష్, ఒర్సు లక్ష్మణ్, ఒడ్డెపల్లి నవీనా కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.

# రాంపల్లిలో ఉచిత కంటి పరీక్ష శిబిరం

## -రోడ్డు భద్రతపై అవగాహన



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** అరైవ్ అలైవ్ ఫేజ్03 కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ ఆధ్వర్యంలో మండలంలోని రాంపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరానికి డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు విచ్చేసి గ్రామస్తులకు పరీక్షలు చేశారు. సుమారు 200 మంది గ్రామస్తులు ఈ శిబిరంలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 20 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందించగా, మరో 5 మందిని కేటరాక్ట్ శస్త్రచికిత్స కోసం రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రూరల్ ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ వాహన దారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని, సీట్ బెల్ట్, హెల్మెట్ వినియోగం ద్వారా ప్రాణాపాయాలను నివారించవచ్చని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని హెచ్చరిస్తూ ప్రజలకు సురక్షిత ప్రయాణంపై అవగాహన కల్పించారు.

# సత్యసాయి సేవా సమితి చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద సత్యసాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా పట్టణానికి వచ్చే ప్రజల కోసం సత్యసాయి సేవా సమితి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమితి ఆధ్వర్యంలో పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ప్రతిరోజూ భోజన సదుపాయం కల్పించడం గొప్ప విషయమని కొనియాడారు. పట్టణంలోని మరికొన్ని ప్రధాన చౌరస్తాల్లో కూడా మజ్జిగ, అంబలి కేంద్రాలు మరియు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సత్యసాయి సేవా సమితి సభ్యులకు మున్సిపల్ కౌన్సిల్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు



మంతెన నర్సింగ్, ఇల్లందుల రజని కృష్ణమూర్తి, సేవా సమితి సభ్యులు తుడుపునూరి వెంకటేశం, బొల్లం అంజన్న, హన్మంత రావు, జ్యోతి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

# కొత్తగూడెం ముట్టడికి డిస్మిస్ కార్మికులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికులకు మరో అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కొత్తగూడెంలో నిర్వహించనున్న హెడ్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి రామగుండం ప్రాంతానికి చెందిన కార్మికులు ఆదివారం బయలుదేరారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పిలుపు మేరకు ఈ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు కార్మిక సంఘం నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో డిస్మిస్ అయిన కార్మికులు రామగుండం రైల్వే స్టేషన్ నుంచి సింగరేణి రైలు ద్వారా కొత్తగూడెంకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సింగరేణి డిస్మిస్ కార్మిక సంఘం నాయకుడు శనిగరపు నారాయణ మాట్లాడుతూ, అనారోగ్యం సహా పలు కారణాలతో ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులు ప్రస్తుతం ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వారి కుటుంబాలు ఆర్థికంగా కష్టాల్లో మగ్గుతున్నాయని పేర్కొన్నారు. డిస్మిస్ కార్మికులకు మరో అవకాశం కల్పించాలని, సేవ్ సింగరేణి పోరుబాటలో ఈ డిమాండ్‌ను కూడా చేర్చినందుకు ఏఐటియుసి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ ముట్టడి కార్యక్రమంలో భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొంటారని చెప్పారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, ప్రభుత్వంతో పాటు యాజమాన్యం స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



# ఉద్యోగావకాశాలపై అవగాహన సదస్సు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** శారద నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో 'టీసీఎస్ అయాన్ జాబ్ అచీవర్ - బిజినెస్ ఎగ్జిక్యూటివ్' కార్యక్రమంపై అవగాహన సదస్సు ఆదివారం నిర్వహించారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై మార్గదర్శనం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. సుబ్బారావు అధ్యక్షత వహించగా, కరీంనగర్ నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్టడీ సెంటర్ కౌన్సిలర్లు, విద్యార్థినీ-విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ, అంబేద్కర్ విశ్వవిద్యాలయం అధికారుల సూచన మేరకు విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

# పురపాలక సంఘం పాలకవర్గానికి ఘనంగా సన్మానం



**చొప్పదండి ప్రభాతవార్త: ..**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ నూతనంగా పాలకవర్గానికి ఘనంగా సన్మానం చేశారు. చైర్ పర్సన్ , వైస్ చైర్ పర్సన్ లను కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మాన సభ అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో నిర్వహించారు. కార్యక్రమానికి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి చేర్మెన్ కొత్తూరి మహేష్ ముఖ్య అతిదిగ హాజరు కావడం జరిగింది చొప్పదండి మున్సిపల్ లోని 14మంది కౌన్సిలర్లకు ఘనంగా శాలువాలు అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరూ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కళ్లేపల్లి అరవింద్,పట్టణ అధ్యక్షులు వడ్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి చింటూ, ఉపాధ్యక్షులు కనకం శ్రీనివాస్, లింగంపెల్లి శ్రీనివాస్ సన్మాన గ్రహీతలుగ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ , వైస్ చెర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ , కౌన్సిలర్ కొట్టే సునీతఅశోక్ ,చిల్ల అర్చన శ్రవణ్ , కనమళ్ళ రాజశేఖర్ , వడ్లూరి అనూష శ్యామ్ ఓలుగోత్తుల సురేష్ , గుర్రం రాజేందర్ రెడ్డి , గుర్రం సుజిత్ రెడ్డి ముద్ధం రాజేశ్వరి తిరుపతి గౌడ్ సంఘ సభ్యులు గాదం రాజమల్లయ్య , సముద్రాల అంజయ్య , కళ్లేపల్లి రత్నం బిజిలి కనుకయ్య , సంభోజి రాజేశం మాచర్ల శ్రీధర్ మాచర్ల దినాకర్ పెద్దెల్లి శేఖర్ మాజీ కౌన్సిలర్ కొత్తూరు మహేష్ ,మాజీ ప్రధాన కార్యదర్శి గోలిపెల్లి కార్తీక్ మాజీ అధ్యక్షులు వడ్లూరి నరేష్, మాజీ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, సోమిడి అభిషేక్,అనంతుల నరేష్,చింతల అమరేందర్,కొత్తూరి ప్రేమ్ కుమార్, మాచర్ల రోహిత్, కొత్తూరి మహేందర్ మాచర్ల ప్రదీప్ వడ్లూరి అఖిల్, కొత్తూరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం యువజన సంఘం నూతన అద్యక్షులు పచ్చునూరి తిరుపతి, అనుమల్ల సత్యం కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రధాన కార్యదర్శిగా వల్లాల జగన్, కోశాధికారిగా దండె సత్యానందం తో పాటు యువజన సంఘం ప్రధానవకార్యదర్శిగా గుండేటి వెంకటరమణ, కోశాదికారిగా పొరండ్ల నితీష్, కార్యవర్గ సభ్యుల ప్రమాణం చేశారు అనంతరం అద్యక్షులు మాట్లాడుతూ.. పద్మశాలి అక్షయపాత్ర, పద్మశాలి కులం కమిటి హాల్, పద్మశాలి కుబుంబ సభ్యులను కలుపుకొని పాలనను కొనసాగిస్తానని తెలిపారు. కార్యక్రమానికి పెద్దపెల్లి ఆర్డీవో బొద్దుల గంగయ్య ముఖ్య అతిథిగా హాజరుకాగా జిల్లా అద్యక్షులు మెతుకు సత్యం, కరీంనగర్ కార్యవర్గం నగరపాలిక కౌన్సిలర్ వాసాల రమేష్, జిల్లా యువజన సంఘం అద్యక్షులు. వల్లాల క్రిష్ణహరి ,ఎలిగేటి తిరుపతి, గౌరవ అద్యక్షులు దండె రాజయ్య, ఎన్నం మునిందర్, దూస రాము, బోగ హరికిషన్,వల్లాల నగేష్, మంచికట్ల విఠల్,మల్లేశం, మారం పెల్లి నాగభూషణం, దండె లింగన్న సిరిపురం ఆనందం, పట్టణ యువజన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఎలక్షన్స్ ఆఫీసర్స్ కళ్యాణడపు శంకరయ్య, దూస లక్ష్మినర్సయ్య, ఉడుత శంకరయ్య పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు పోలీసుల చర్యలు



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పోలీసుల ఆధ్వర్యంలో 3 వ విడత రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ పై చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం లొ భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు రోడ్డుపై ఏర్పాట్లు చేసిన స్పీడ్ బ్రేకర్స్ గుర్తించడానికి వీలుగా రోడ్డుపై తెల్లటి లైన్ లను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సై నరేష్ రెడ్డి ఏఎస్ఐ సమ్మయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సర్పంచ్ రాములు కు మహానంది పురస్కారం

**ఓదెల,ప్రభాతవార్త:**



తెలుగు వెలుగు సాహితీ వేదిక కరీంనగర్ లో నిర్వహించారు తెలుగు వెలుగు సాహితీ సంస్థ వారు జాతీయ సామాజిక సేవలో మహానంది పురస్కారం అందుకున్న గూడెం సర్పంచి చిట్ల రాములు మాట్లాడుతూ సర్పంచిగా గెలిచి నేటితో వంద రోజులు అయిన సందర్భంగా నా సేవను గుర్తించి తెలుగు వెలుగు సాహితి సంస్థవారు జాతీయ సామాజిక సేవలో (మహానంది) పురస్కారం అందజేశారని తెలిపారు

## నేరాల నియంత్రణకే గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మండలంలోని రాంపల్లి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం సర్పంచ్ సంపత్ రావు తన సొంత ఖర్చులతో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నేరాలను నియంత్రించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకట్ట వేయడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు జీవించాలనే ఉద్దేశంతోనే ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటున్నామని, గ్రామ ప్రజలందరూ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. సర్పంచ్ చొరవతో గ్రామంలో భద్రత మెరుగుపడటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**....రామడుగు ప్రభాతవార్త**

:రామడుగు మండల కేంద్రంలో టిడిపి నాయకులు పూరెల్ల మనోజ్ ఆధ్వర్యంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ జెండా ఆవిష్కరణ చేసి స్వీట్ల పంపిణి చేశారు.అనంతరం మాట్లాడుతూ యుగపురుషుడు తెలుగువారి ఆరాధ్య దైవం అయినటువంటి స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించినటువంటి తెలుగుదేశం పార్టీ తరతరాల తెలుగువారి ఆకాంక్షకు ప్రతిరూపమని,తెలుగువారి ఆత్మగౌరవానికి చిహ్నంగా పుట్టిన పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మునీందర్, శ్రీ రామోజీ కిషన్, సిరికొండ సాయి తేజ, బొడ్ల శ్రీధర్, గోనపల్లి వెంకటేష్, అనుపురం శ్రీనివాస్, తూడి సుమన్, మాదం చిరంజీవి, శ్రీనివాస్ గౌడ్,గంటే సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్షరజ్ఞానంతోనే సమాజంలో శక్తివంతులుగా ఎదగవచ్చు

**పెద్దపల్లి రూరల్, ప్రభాత వార్త:**

అక్షరజ్ఞానంతోనే సమాజంలో శక్తివంతంగా ఎదగగలరని, మహిళలు అక్షరజ్ఞానం సాధించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని మారేడుగొండ సర్పంచ్ గుర్రం దేవేంద్ర, ఉప సర్పంచ్ గుర్రం శ్రీధర్ అన్నారు. ఆదివారం పెద్దపల్లి మండలం మారేడుగొండ గ్రామంలో నిర్వహించిన ఖిఉల్లాస్ అమ్మకు అక్షరమాలఖి కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్య అనేది మహిళల ఎదుగుదలకు ప్రధాన ఆధారమని, మహిళలు చదువుపై అవగాహన పెంచుకొని అన్ని రంగాల్లో రాణించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీవో అధ్యక్షురాలు లత, గ్రామ సీఏ కవిత, రాజు, అంగన్వాడీ టీచర్ సులోచన, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## లచ్చయ్యకు ఘనంగా సన్మానం



**చొప్పదండి ప్రభాతవార్త:**

నీలకంఠ భజనమండలి గణేష్ నగర్,కరీంనగర్ ఆధ్వర్యంలో దత్తాత్రేయస్వామి దేవాలయం వరదవెల్లి గ్రామంలో 2కోట్ల రామకోటి పుస్తకములు అందజేశారు ఈ సందర్భంగా 5 పంచమహావృక్షములు నాటారు కార్యక్రమంలో శ్రీ నీలకంఠ భజన మండలి గౌరవ అధ్యక్షులు, గర్రెపల్లి ఆంజనేయులు , వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల శ్రీధర్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు ఉత్తమ గాయకుడు చొప్పదండి చీకట్ల లచ్చయ్య పూలమాలతో పంజాల హేమ కు సన్మానం చేశారు దేవాలయంలో రామ కోటి 24 వ ముద్రణ శ్రీ దత్తకోటి 1 వ ముద్రణ పుస్తకాలు సభ్యుల అందరి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. శ్రీ నీలకంఠ భజనమండలి సభ్యులు 200 మంది భక్తులచే రెండు గంటలు భజన చేశారు.

## తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దు

**నడిగూడెం, మార్చి 29, ప్రభాతవార్త :**

నడిగూడెంలో ఆదివారం స్థానిక ప్రజలకు, వాహనదారులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. సామాజిక అంశాలు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, మైనర్ డ్రైవింగ్, తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం, సైబర్ మోసాల నివారణ, డ్రగ్స్ గంజాయి నిర్మూలన, సామాజిక భద్రత పౌరుల బాధ్యత అంశాల పట్ల అవగాహన కల్పించారు.

# ఆత్మరక్షణకు కుంగ్ ఫూ దోహదం

- వేములవాడలో బెల్టుల ప్రదానోత్సవం
- వంద మంది విద్యార్థులకు బెల్టుల ప్రదానం
- గ్రాండ్ మాస్టర్ వీరాచారి
- అలరించిన విద్యార్థుల విన్యాసాలు

వేములవాడ, ప్రభాతవార్త:



కుంగ్ ఫూ నేర్చుకోవడం ద్వారా ఆత్మరక్షణ పెంపొందించుకోవచ్చని వీరా కుంగ్ ఫూ అకాడమీ ఆల్ ఇండియా చీఫ్ ఎగ్జామినర్, లెజెండరీ గ్రాండ్ మాస్టర్ సూచించారు. ఆదివారం వేములవాడలోని శ్రీనివాస్ కళ్యాణ



మండపంలో వీరా కుంగ్ ఫూ విద్యార్థులకు బెల్టుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో దోహద పడుతుందన్నారు. బాల, బాలికలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునేలా తల్లిదండ్రులు మరింత ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు ఉచిత మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికేట్స్ అందజేశారు. విద్యార్థులు చేసిన విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సెలర్లు తోట రాజు, కొండ శేఖర్, సీనియర్ నాయకులు చిలుక రమేష్, కట్కూరి శ్రీనివాస్, వీరా కుంగ్ ఫూ అసిస్టెంట్ గ్రార్ మాస్టర్, చీఫ్ ఎగ్జామినర్ నేరెళ్ల శ్రీధర్ గౌడ్, మాస్టర్లు కనక ప్రసాద్, రాకేష్, బాలరాజు తదితరులున్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు బిజెపి పార్టీ బిజెపి

## -బిజెపి జిల్లా అధ్యక్షులు గోపి

చందుర్తి ప్రభాతవార్త:

క్రమశిక్షణకు మారుపేరు బిజెపి పార్టీ అని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ మండల ప్రశిక్షణ మహా అభియాన్ 2026 సందర్భంగా 24 గంటల శిక్షణ శిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ బిజెపి ఒక క్రమశిక్షణ గల, సిద్ధాంతపరమైన పార్టీ అని అన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి బలమైన సిద్ధాంతాలు, దేశభక్తి భావన, సేవా దృక్పథం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని పనిచేయాలన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి అంత్యోదయ సిద్ధాంతం సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలి అన్న భావ!!నప్రతి కార్యకర్తకు మార్గదర్శకమన్నారు. అదే భావంతో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్రమశిక్షణే పార్టీ బలమని, ఒక కార్యకర్త తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ, దేశ ప్రయోజనాలను ముందుంచాలన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తేనే బిజెపి మరింత బలపడుతుందన్నారు. శిక్షణ శిబిరాలు కార్యకర్తలకు పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. ప్రతి కార్యకర్త ఈ



అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలన్నారు. మండల స్థాయి నుండి బూత్ స్థాయి వరకు క్రమబద్ధమైన వ్యవస్థను నిర్మించి పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో బిజెపి ఘన విజయాలు సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కొడిపల్లి గోపాల్ రెడ్డి లు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, బిజెపి చందుర్తి, రుద్రంగి మండలాల బిజెపి అధ్యక్షులు మొకిలే విజేందర్, కర్ణవత్తుల వేణు, బిజెపి నాయకులు నంద్యాడపు వెంకటేష్, పొంచెట్టి రాకేష్, చిర్రం తిరుపతి, పెరక గంగరాజు, పెరక రంజిత్, మర్రి రాజు, గంగాధర్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీరామ పట్టాభిషేకం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త :

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆదివారం శ్రీరాముడి పట్టాభిషేకం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అధికారులు స్వామివారికి పట్టువస్త్రాలను సమ ర్పించగా యాజ్ఞచార్యులు మరిగంటి రామగోపాలచార్యులు, అర్చకులు రంగ నాయకుల శ్రీనివాస్, తిరునహరి కృష్ణ, లక్ష్మణ్‌లు తమ మంత్రోచ్ఛరణాల మధ్య అలంకరించారు. అనంతరం ఆలయ ఆవరణలోఅత్యంత సుందరంగా ముస్తాబు చేసిన వేదికలో శ్రీ సీతారామస్వామి ఉత్సవ విగ్రహాలను ఆశీనులు చేశారు. శ్రీరాముడికి రాజదండం, రాజముద్రిక, పచ్చల పతకం, చింతాకు పతకం సీతమ్మకు, శ్రీరామదూడ లక్ష్మణస్వామికి దాతలు పట్టాభిషికుడైన



రామయ్యకు సమర్పించారు. ప్రధాన లాంఛనమైన సామ్రాట్ కిరిటాన్ని రామయ్యకు ధరింపజేయగా శ్రీరామంజనేయ దీక్షపరులు, భక్తుల జేజేధ్వానులతో రాములగుట్ట మార్మోగింది. ఇక్కడ సర్పంచ్ పన్నాల లకార్మెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

## -చందుర్తి ఎస్ఐ రమేష్



చందుర్తి, మార్చి 29: ప్రభాత వార్త:

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్సై జె. రమేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ క్రికెట్, జూదం వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని తెలిపారు, మండల పరిధిలో ఎవరైనా బెట్టింగ్‌లు నిర్వహించినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరంగా కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 100 డయల్ లేదా 9187126 56420 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామన్నారు. ముఖ్యంగా యువత ఆశకు పోయి బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, కష్టార్జితాన్ని వృధా చేసుకోవద్దని ఎస్సై రమేష్ తెలిపారు.

# వేములవాడ వార్త

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి విద్యుత్ తీగల అడ్డు

### -స్లాబ్ దశలో ఆగిన ఇంటి నిర్మాణం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని మీసాల గంగవ్వ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయింది. ఆమే స్వంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టింది. చుట్టు గోడలు, పిల్లర్ల పని పూర్తయి స్లాబ్ దశకు వచ్చింది. అయితే స్లాబ్ వేయ డానికి సెంట్రింగ్ పని చేయాల్సి ఉండగా ఇంటి పై నుండి విద్యుత్ తీగలు అడ్డుగా ఉండి ప్రమాదకరంగా ఉండడంతో సెంట్రింగ్ పనులు చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదని, ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని భాదితురాలు మీసాల గంగవ్వ తమ ఆవేదన వ్యక్తం చేసారు. సమయానికి ఇంటి నిర్మాణం పూర్తి చేయకపోతే బిల్లులు ఆగిపోతాయని, విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తమ ఇంటిపై నుండి వెళ్ళిన విద్యుత్ తీగలు తొలగించాలని గంగవ్వ వేడుకుంటుంది.

## చందుర్తిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చందుర్తి మార్చి ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు లింగంపల్లి వెంకటి జెండా గద్దె వద్ద టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మెంగని హన్మాండ్లు, మర్రి కొమురయ్య, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత కోసం పరీక్షలు

చందుర్తి ప్రభాతవార్త:



శత శాతం అక్షరాస్యతను సాధించేందుకే ప్రభుత్వం ఉల్లాస కార్యక్రమాన్ని చేపట్టిందని చందుర్తి మండలం మూడపల్లి సర్పంచ్ చిలుక మల్లేశ్వరి అంజి బాబు అన్నారు, చందుర్తి మండలంలోని 19 గ్రామాల్లో నిరక్షరాస్యులైన వయోజన మహిళలకు ఉల్లాస్ పథకంలో భాగంగా ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంద శాతం అక్షరాస్యతను సాధించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయన్నారు. దీనిలో భాగంగా 15 ఏళ్ల పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు చదవడం, రాయడం నేర్పిస్తున్నారు. వారి సామర్థ్యాలను పరీక్షించేందుకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ని పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. మండలంలోని మహిళా సంఘాల్లో మొదటి విడతలో నిరక్షరాస్యులు 686 మంది మహిళలు పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పులి సత్తయ్య, కటకం మల్లేశం, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, వట్టెంల రవి, మహిళా సంఘం అధ్యక్షులు, వివోఏలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా పనిచేయాలి

## -అభివృద్ధి పేరుతో అన్యాయం చేయొద్దు

## -కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రెండ్ల కృష్ణమూర్తి

రామగిరి ప్రభాతవార్త:



ప్రజా అవసరాలు, గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని అభివృద్ధి పేరుతో అన్యాయం చేయొద్దని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెండ్ల కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కల్వచర్ల గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విడుదల చేసిన నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా పూర్తిగా వినియోగించాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందని గ్రామంలో అత్యవసర అవసరాలు ఉన్న అనేక ప్రాంతాలు ఉన్నప్పటికీ, వాటిని పక్కనబెట్టి కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం నిధులను మళ్లించడం సరైన విధానం కాదని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా కల్వచర్ల గ్రామం నుండి నవాబ్ పేట్ వరకు ఉన్న 20-30 అడుగుల వెడల్పు రహదారిని, కొత్తగా ఏర్పడే గ్రీన్ ఫీల్డ్ రోడ్‌కు అనుసంధానంగా చేసి అభివృద్ధి చేస్తే గ్రామానికి మరింత ప్రయోజనం ఉంటుందని భావించి, దాని కోసం నిధులు కేటాయించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆ రహదారిని కేవలం 12 ఫీట్ వెడల్పుతో, ఇట్టి ప్రాంతంలో అత్యవసరంగా నిర్మించడం గ్రామ భవిష్యత్తుకు అనుకూలం కాదని, ఇది ప్రజల ఆశలను దెబ్బతీసే నిర్ణయమని అన్నారు. జనాభా పెరుగుతున్న దృష్ట్యా, ఈ రహదారి భవిష్యత్తులో గ్రామానికి కీలకంగా మారే అవకాశం ఉందని, అందుకే ప్రణాళికాబద్ధంగా విస్తృతంగా నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, గ్రామంలో ఇంకా రహదారి సౌకర్యం లేని అనేక ప్రాంతాలు ఉన్నాయని ముఖ్యంగా ఎస్సీ కాలనీలో అక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, ఆ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను కోరారు. కొంతమంది వ్యక్తులు ప్రజా వ్యతిరేక కార్యక్రమాల్లో మంత్రి పేరు వాడుకుని ఆయనను బదనాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇటువంటి చర్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ప్రజల ప్రయోజనాలను పక్కనబెట్టి తీసుకునే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ దేవ రామస్వామి, మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, ఒర్రె సదయ్య, వార్డు సభ్యులు గోనె రాము, కాటా రాజేందర్, వేముల వెంకటేశ్వర్లు, అనవేన మొగిలి, బూడిద రాజేందర్, రొడ్డ సంపత్ యూత్ కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల మల్లేష్ గౌడ్, సురం లక్ష్మణ్, పడాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శాత్రాజ్ పల్లిలో కొత్త బోరు ప్రారంభం

## -తీరిన ఏళ్ల నాటి తాగునీటి సమస్య

## -గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్

ముత్తారం, ప్రభాతవార్త:



శాత్రాజ్ పల్లిలో కొత్త బోరును ప్రారంభించి ఏళ్ల నాటి తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ వెల్లడించారు. ఆదివారం ముత్తారం మండలం పారుపల్లి పంచాయతీ పరిధి శాత్రాజ్‌పల్లి గిరిజన ప్రాంతంలో కొత్త బోరు వేయించి, మోటార్ బిగించి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వాగు ఉధృతి వల్ల నీరు దొరక్క, వేసవిలో భూగర్భ జలాలు తగ్గి ప్రజలు పడ్డ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. బోరు నుంచి నీరు రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ముంజం అంజయ్య, యూత్ అధ్యక్షులు కారుపకాల శ్రీకాంత్, గ్రామ సిబ్బంది కుమార్, ముంజం మల్లయ్య, గట్టయ్య, మల్లయ్య, రాజయ్య, సంతోష్, అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ చొరవ పట్ల !!కతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మంథని ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మంథని లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ అందె భాస్కరా చారి, పార్టీ సీనియర్ నాయకులు మంథని మండల పార్టీ అధ్యక్షులు మాదురబోయిన ఓదెలు తెలుగు యువత పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బడుగు మహేష్, కమాన్పూర్ మండల పార్టీ అధ్యక్షులు కీర్తి సత్యనారాయణ రామగిరి మండల పార్టీ అధ్యక్షులు కంటిపూడి రామకృష్ణ, కాటారం మండల పార్టీ అధ్యక్షులు చీరల మల్లారెడ్డి, మంథని ముత్తారం అధ్యక్షులు ఎండి రాజ్ మహమ్మద్ మహాదేవపూర్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నాగుల ధర్మయ్య, మహా ముత్తారం మండల యూత్ అధ్యక్షులు జాటు మహేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లెలపల్లెలో మహిళలకు అక్షరాస్యత పరీక్షలు నిర్వహణ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని జిల్లెలపల్లె గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ గడ్డం రాజేశం హాజరై ఈ పరీక్ష లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుపై ఆసక్తి చూపి సంతకాలు నేర్చుకోవాలని, దీనివల్ల రోజువారీ పనుల్లో ఇబ్బందులు తప్పుతాయని వివరించారు. గ్రామంలోని మహిళా గ్రూపు సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యావంతులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు రుద్రవీణ రేవతి శంకర్, అంగన్వాడి టీచర్ సుజాత, సిఏ సుమ లత తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా అమ్మకు అక్షరమాల

మంథని ప్రభాతవార్త:



నిరక్షరాస్యత నిర్మూలనలో భాగంగా మహిళలు అందరికీ విద్య అందుబాటులో ఉండాలని ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఉద్దేశంతో అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని మంథనిలో నిర్వహించారు. మెప్మా ఎండి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో ఆదివారం నిరక్షరాస్యత నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన అమ్మ కు అక్షరమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మంథని పురపాలక సంఘం పరిధి లోని 13 వార్డులకు 10 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో 262 మంది పరీక్షకు హాజరై రు. ఈ కార్యక్రమంలో సిఒ. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు రావికంటి రామయ్య గుప్తా వర్ధంతి

మంథని ప్రభాతవార్త:

మంత్రకూట వేమన ప్రజాకవి ఆర్యవైశ్య సంఘ ఆస్థాన కవిగా గుర్తింపు పొందిన కీర్తిశేషులు రావి కంటి రామయ్య గుప్త 17వ వర్ధంతి సోమవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు ఆయన విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి పట్టణం లోని ఆర్యవైశ్యుల తో పాటు ఆయన అభిమానులు పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# మహిళలు తప్పనిసరిగా చదువు నేర్చు కోవాలి

## -కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్

మంథని రూరల్ ప్రభాతవార్త :



మహిళలందరూ తప్పనిసరిగా చదువు నేర్చుకోవాలని మంథని మండలం కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ అన్నారు. ఆదివారం గ్రామంలో మహిళ అక్షరాస్యత కార్యక్రమం ఉల్లాస్ లో భాగంగ జడ్పిహెచ్ఎస్ స్కూల్ కన్నాల గ్రామంలో మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మాట్లాడుతూ మహిళ గ్రూపు సభ్యులు అందరూ చదువుకొని సంతకం వచ్చే విధంగా నేర్చుకోవాలని మహిళా గ్రూపు సభ్యులను గ్రామ సర్పంచ్ కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి వార్డు సభ్యులు రజిత , సీఏ కోమలత మహిళ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# 31న ముత్తారంలో మెగా హెల్త్ క్యాంపు

**ముత్తారం, ప్రభాతవార్త:** ఈ నెల 31న ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం మెడికల్ కాలేజీకి చెందిన ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లతో ఈ మెగా హెల్త్ క్యాంపు చేపట్ట నున్నట్లు వెల్లడించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. శిబిరంలో కంటి వైద్య నిపుణులు, ఎముకలు కీళ్ల నరాల స్పెషలిస్ట్, జనరల్ ఫిజీషియన్, స్త్రీ వైద్య నిపుణు రాలు, చిల్డ్రన్ స్పెషలిస్ట్, డెంటిస్ట్ పాల్గొని వైద్య సేవలు అం దిస్తారని పేర్కొ న్నారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల సర్పంచులు గ్రామాల్లో మైక్ ద్వారా ప్రచారం చేయించి రోగులు క్యాంపునకు వచ్చేలా చూడాలని, మండల ప్రజలు ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు



**రామగిరి ప్రభాతవార్త:** మహిళల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని ఆ దిశగా ప్రభుత్వం ముందు కెళ్తుం దని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. ఈ మేరకు జూలపల్లి జిల్లా పరిషత్ పాఠ శాలలో ఐకెపి ఆధ్వర్యంలో వివిధ గ్రూపుల వారికి అక్షరాస్యతపై ఆదివారం పరీక్షలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ వైనాల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో పథకాలను ప్రవే శపెట్టడం జరిగిందని, ముఖ్యంగా ఉచిత విద్యుత్, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, గ్యాస్‌పై సబ్సిడీ, మహిళలకు వడ్డీ లేని రుణాలు, వంటి పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని పేర్కొన్నారు. అందుకొరకే ప్రతి మహిళ అక్షరాభ్యాసం పూర్తిగా నేర్చుకోవాలని అక్షరా స్యులుగా మారితే వారి జీవితాలు మారు తాయని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జూలపల్లి సర్పంచ్ పోల్సాని వనిత సాయికుమార్, వార్డు స భ్యుడు సత్యనారాయణ, చొప్పరి సంతోష్, ఐకెపి సిసి బిక్షపతితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎండపల్లి ఇరువురు నేతలకు నామినేటెడ్ పదవుల ప్రచారం

## -అభిమానుల్లో ఉత్సాహం ఉరకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండ పల్లి మం డల రాజకీ యాల్లో నామినేటెడ్ పద వుల అంశం మరోసారి చర్చనీయాంశంగా మా రింది. ఎండపల్లి మండలం పాతగూడూరు గ్రామ నేత పొనుగోటి శ్రీనివాసరావు, సూరారంగ్రామానికి చెందిన మద్దుల గోపాల్ రెడ్డి, పేర్లు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల కోసం పరిశీలనలో ఉన్నాయన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలిచింది. పొనుగోటి శ్రీనివాసరావు గతంలో వెల్గటూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసి పరిపాలనా అనుభవం సంపాదించగా, మద్దుల గోపాల్ రెడ్డి ఎండపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడిగా రైతు సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు. ఇద్దరు నాయకులు కూడా సామాజిక సేవా కార్యక్రమాలు, దానధర్మాలు, ఆర్థిక సహాయం వంటి అంశాల ద్వారా స్థానికంగా విశేష గుర్తింపు పొందారు. గ్రామీణ స్థాయిలో ప్రజలతో మమేకమవుతూ, అవసర సమయంలో ఆర్థికంగా మరియు అన్ని విధాలుగా అండగా నిలవడం వారి ప్రజాదరణకు ప్రధాన కారణాలుగా విశ్లేషకులు, రాజకీయ నేతలు, ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల కేటాయింపులపై చర్చలు వేగం పుంజుకున్న నేపథ్యంలో, ఈ ఇద్దరి పేర్లు వినిపించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అధికార వర్గాలతో అనుబంధాలు, రాజకీయ ప్రభావం, ఆర్థిక సామర్థ్యం వంటి అంశాలు వీరి అవకాశాలను బలపరుస్తున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే, ఈ ప్రచారంపై అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో స్పష్టత రాలేదు. అయినప్పటికీ, ఇప్పటికే వారి అభిమాన వర్గాల్లో ఉత్సాహం కనిపిస్తోంది. సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతుండగా, గ్రామాల్లో చర్చలు జోరందుకున్నాయి. గ్రామీణ రాజకీయాల్లో సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, స్థానిక నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగాలంటే సామాజిక బలం, ఆర్థిక వనరులు, రాజకీయ అనుబంధాలు సమతౌల్యం కావాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. నామినేటెడ్ పదవులు కేవలం గౌరవప్రదమైన గుర్తింపే కాకుండా, భవిష్యత్ రాజకీయ దిశను నిర్ణయించే వేదికగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండపల్లి మండలానికి చెందిన ఈ ఇద్దరు నాయకులకు నిజంగా అవకాశం దక్కుతుందా లేదా అన్నది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతల చేతుల్లో ఉందనే అంశం తీవ్ర ఉత్కంఠతో ఆసక్తికరంగా మారింది.

# గొల్లపల్లిలో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహణ

## -అభిమానుల్లో ఉత్సాహం ఉరకలు

ఎండపల్లి ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ఎండ పల్లి మం డల రాజకీ యాల్లో నామినేటెడ్ పద వుల అంశం మరోసారి చర్చనీయాంశంగా మా రింది. ఎండపల్లి మండలం పాతగూడూరు గ్రామ నేత పొనుగోటి శ్రీనివాసరావు, సూరారంగ్రామానికి చెందిన మద్దుల గోపాల్ రెడ్డి, పేర్లు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవుల కోసం పరిశీలనలో ఉన్నాయన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నిలిచింది. పొనుగోటి శ్రీనివాసరావు గతంలో వెల్గటూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడిగా పనిచేసి పరిపాలనా అనుభవం సంపాదించగా, మద్దుల గోపాల్ రెడ్డి ఎండపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడిగా రైతు సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషించారు. ఇద్దరు నాయకులు కూడా సామాజిక సేవా కార్యక్రమాలు, దానధర్మాలు, ఆర్థిక సహాయం వంటి అంశాల ద్వారా స్థానికంగా విశేష గుర్తింపు పొందారు. గ్రామీణ స్థాయిలో ప్రజలతో మమేకమవుతూ, అవసర సమయంలో ఆర్థికంగా మరియు అన్ని విధాలుగా అండగా నిలవడం వారి ప్రజాదరణకు ప్రధాన కారణాలుగా విశ్లేషకులు, రాజకీయ నేతలు, ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల కేటాయింపులపై చర్చలు వేగం పుంజుకున్న నేపథ్యంలో, ఈ ఇద్దరి పేర్లు వినిపించడం ప్రాధాన్యత సంతరిం చుకుంది. అధికార వర్గాలతో అనుబంధాలు, రాజకీయ ప్రభావం, ఆర్థిక సామర్థ్యం వంటి అంశాలు వీరి అవకాశాలను బలపరు స్తున్నాయని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే, ఈ ప్రచారంపై అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో స్పష్టత రాలేదు. అయినప్పటికీ, ఇప్పటికే వారి అభిమాన వర్గాల్లో ఉత్సాహం కనిపిస్తోంది. సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతుండగా, గ్రామాల్లో చర్చలు జోరందుకున్నాయి. గ్రామీణ రాజకీయాల్లో సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, స్థానిక నాయకత్వం నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగాలంటే సామాజిక బలం, ఆర్థిక వనరులు, రాజకీయ అనుబంధాలు సమతౌల్యం కావాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. నామినేటెడ్ పదవులు కేవలం గౌరవప్రదమైన గుర్తింపే కాకుండా, భవిష్యత్ రాజకీయ దిశను నిర్ణయించే వేదికగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎండపల్లి మండలానికి చెందిన ఈ ఇద్దరు నాయకులకు నిజంగా అవకాశం దక్కుతుందా లేదా అన్నది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతల చేతుల్లో ఉందనే అంశం తీవ్ర ఉత్కంఠతో ఆసక్తికరంగా మారింది.

# మహిళల అక్షరాస్యతకు కొత్త వెలుగు

**-చదువుతో ముందుకు మహిళలు**

**- గ్రామాభివృద్ధికి పునాది**

**-సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి**

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో మహిళా సంఘాల సభ్యుల కోసం నిర్వహించిన అక్షరాస్యత కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. చదువుపై ఆసక్తి చూపిన మహిళలకు గత కొంతకాలంగా ప్రత్యేక శిక్షణ అందించి, ఆదివారం తుది పరీక్షలను నిర్వహించారు. ఈ పరీక్షలను సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. శిక్షణ పొందిన మహిళలు తమ పేర్లు రాయడం, సంతకాలు చేయడం మాత్రమే కాకుండా, ప్రాథమిక అక్షరజ్ఞానం కూడా సంపాదించారు. పరీక్షలో వారు ఉత్సాహంగా పాల్గొని నేర్చుకున్న విషయాలను ఆచరణలో చూపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి మహిళ అక్షరాస్యురాలిగా మారాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే కుటుంబం, గ్రామం అభివృద్ధి చెందుతాయని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా మహిళలు ముందుకు వచ్చి చదువు నేర్చుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలకు చదువు పట్ల అవగాహన

**మంథని రూరల్ ప్రభాతవార్త:** మహిళలకు చదువు పట్ల అవగాహనా ఉల్లాస్ నావభారత్ ఆధ్వర్యంలో మహిళలకు మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో ఉల్లాస్ స్కీం పథకం కింద నిరక్షరాసులైన మహిళలకు అక్షరాస్యతపై అవగాహన పెంపొందించేందుకు నవభారత్ ఆధ్వర్యంలో మహిళాలకు పరీక్షలు నిర్వహించారు. గ్రామంలోని మహిళాలాలు ఈ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొని తమ చదువు నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మహిళలకు ప్రాథమిక చదవడం, రాయడం, సంఖ్యలపై అవగాహన కల్పించారు. పరీక్షల ద్వారా మహిళల నేర్చుకునే స్థా యిని అంచనా వేయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ పాల్గొని మాట్లాడుతూ మహిళల అక్షరాస్యత గ్రామ అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి మహిళ చదువు నేర్చుకుని స్వయం సమృద్ధి సాధించాలని, ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఏ గువ్వల రజిత అంగన్వాడీ టీచర్ రాజ్య లక్ష్మి మహిళాలాలు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సుమారు 145 కి పైగా పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప

# ధర్మపురి వార్త



## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్ని ధర్మపురి పట్టణంలో ఆదివారం స్థానిక టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల శాఖ అధ్యక్షులు వుప్పుల రామకృష్ణయ్య పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమందాస్ శ్రీనివాస్, ఒజ్జల పుల్లయ్య, అయ్యోరు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే గ్రామ వికాసం

### -అమ్మకు అక్షరమాల

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండలం లోని గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్న 1404 మంది మహిళలకు గత కొంతకాలంగా శిక్షణ ఇచ్చి, ఆదివారం వారికి తుది పరీక్షలు పెట్టారు. ఇందుకు 961మంది పరీక్షలు రాశారు ఐకెపి సీసీలు ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ శిక్షణలో పాల్గొన్న మహిళలు తమ పేర్లు రాయడం, సంతకాలు చేయడం నేర్చుకున్నారు. పరీక్షలో వారు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తాము నేర్చుకున్న అక్షరాలను రాసి చూపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి మహిళ చదువుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రయత్నం చేశామని చెప్పారు. మహిళలు అక్షరాస్యులైతేనే కుటుంబానికి, గ్రామానికి మేలు జరుగుతుందన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా మహిళలు ముందుకు వచ్చి చదువు నేర్చుకోవడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఐకెపి సీసీలు మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలకు అక్షరాస్యత పరీక్షలు నిర్వహణ

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని జిల్లెలపల్లె గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ గడ్డం రాజేశం హాజరై ఈ పరీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుపై ఆసక్తి చూపి సంతకాలు నేర్చుకోవాలని, దీనివల్ల రోజువారీ పనుల్లో ఇబ్బందులు తప్పుతాయని వివరించారు. గ్రామంలోని మహిళా గ్రూపు సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యావంతులు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు రుద్రవీణ రేవతి శంకర్, అంగన్వాడి టీచర్ సుజాత, సిఏ సుమలత తదితరులు పాల్గొన్నారు.



# లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం

❖8,120 కేసులు పరిష్కారం

❖రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం అందుతుందని, కమిషనరేట్ పరిధిలో మొత్తం 8,120 కేసులు పరిష్కరించినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదై అండర్ ఇన్వెస్టిగేషన్ మరియు కోర్టు విచారణలో ఉన్న 674 ఐపీసీ కేసులు, 17 ఎస్ఎల్ఎల్ కేసులు పరిష్కరించబడ్డాయి. వీటితో పాటు 2,537 ఇపెట్టి కేసులు, 4,892 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కలిపి మొత్తం 8,120 కేసులు పరిష్కారమయ్యాయని అంబర్ కిషోర్ ఝా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా పెట్టి కేసులు, ట్రాఫిక్, ఎక్సైజ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర స్వల్ప చట్టపరమైన కేసులు వేగంగా పరిష్కారం కావడంతో ప్రజలకు సమయం, ఖర్చు ఆదా అయిందని పేర్కొన్నారు. గత 15 రోజులుగా రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు, కోర్టు సిబ్బంది కేసుల్లో ఉన్న పక్షాలను స్వయంగా కలిసి రాజీ మార్గమే ఉత్తమ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించడంతో లక్ష్యానికి మించి కేసులు పరిష్కారమయ్యాయని వివరించారు. ఈ విజయవంతమైన ఫలితాలు సాధించిన పోలీస్ స్టేషన్ల సిబ్బందిని అభినందిస్తూ, ప్రతిరోజూ మానిటరింగ్ చేసిన అధికారులకు త్వరలో రివార్డులు అందజేస్తామని కమిషనర్ ప్రకటించారు. కమిషనరేట్‌లో సమావేశాలు నిర్వహిస్తూ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి కృషి చేసిన రెండు జోన్ల ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థకు పోలీస్ శాఖ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

⬟నాణ్యత ప్రమాణాలు పాటించాలి

⬟అధికారుల ప్రతిరోజు పరిశీలించాలి

⬟ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 6వ వార్డులో 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం శరవేగంగా విస్తరిస్తుందిజగిత్యాల పట్టణం లో శివారు ప్రాంతాలు కలపడం తో అభివృద్ది విస్తరించే ప్రయత్నం చేయటం జరిగింది.ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణ సమయం లో రోడ్డు వెడల్పు గా ఉండే విధంగాలే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి.తడి పొడి చెత్త వేరుగా ఇవ్వాలి.పట్టణ అభివృద్ధి లో ప్రజలు భాగస్వామ్యం కావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ వైస్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి,కౌన్సిలర్ వీటి లక్ష్మీ నారాయణ,మాజీ వైస్ చైర్మన్ మన్సూర్,సురేందర్ రావు, క్యాదసు నాగయ్య, కొలగని మధు, డి ఇ ఆనంద్ ఈ అనిల్,కౌన్సిలర్ లు వార్డు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా గ్రానైట్ అక్రమాలపై సిబిసిఐడి విచారణకు ఆదేశం

-2014 నుంచి అక్రమ మైనింగ్ పై సమగ్ర దర్యాప్తు

-సినరేజ ఫీజులు కట్టిస్తాం

-సీఎం రేవంత్ సంచలన ప్రకటకన

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:**ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దశాబ్ద కాలంపైగా సాగుతున్న గ్రానైట్ అక్రమ మైనింగ్, సినరేజీ ఫీజుల ఎగవేత అంశంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా సిబిసిఐడి విచారణకు ఆదేశించడం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది

▪కుంభకోణం..విజిలెన్స్ నివేదిక

2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం సమర్పించిన అప్రైజల్ రిపోర్ట్ నంబర్ 60 ఈ అక్రమాలను మొదటిసారి వెలుగులోకి తెచ్చింది.అందులో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దాదాపు 8 ఏజెన్సీలు ఎటువంటి ట్రాన్సిట్ పర్మిట్లు లేకుండా 7.68 లక్షల క్యూబిక్ మీటర్ల గ్రానైట్‌ను 6 రైల్వే స్టేషన్ల ద్వారా తరలించినట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.ప్రభుత్వానికి చెల్లించాల్సి న రూ. 124.94 కోట్ల సినరేజ్ ఫీజును చెల్లించకపోవడంతో, ఐదింతల జరిమానాతో కలిపి మొత్తం రూ. 749 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇచ్చినప్పటికీ,కేవలం రూ.13.18 కోట్లు మాత్రమే వసూలైనట్లు సమాచారం.

▪ఈడీ జోక్యం:

నవంబర్ 2022లో ఈడీ జరిపిన సోదాల్లో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి.చైనా, హాంకాంగ్ వంటి దేశాలకు అక్రమంగా గ్రానైట్ ఎగుమతి చేయడం, హవాలా మార్గంలో నిధుల మళ్లింపు జరిగినట్లు గుర్తించారు.ఫెమా ఉల్లంఘనలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఉద్యోగుల పేరుతో బినామీ బ్యాంకు ఖాతాలను వాడి లావాదేవీలు జరిపినట్లు అధికారులు స్పష్టం చేశారు.నిధులు మళ్లించిన కొన్ని చైనీస్ సంస్థల పేర్లు అంతర్జాతీయ పనామా లీక్స్‌లో కూడా ఉండటం గమనార్హం.

▪వార్త ఆనాడే చెప్పింది



గతంలో గ్రానైట్ మాఫియా ఆగడాలపై ప్రభాతవార్త వరుస కథనాలు వెలువరించిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠకులకు విదితమే.. కాస్త ఆలస్యంగానైనా అక్రమ గ్రానైట్,మైనింగ్ ముసుగులో జరిగిన కుంభకోణాలకు సంబంధించి నిజానిజాలు వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీబీసీఐడీ విచారణకు ఆదేశించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

▪అసెంబ్లీలో సీఎం సంచలన ప్రకటన

గత పదేళ్లుగా అటకెక్కిన ఈ ఫైళ్లను ముఖ్యమంత్రి మళ్లీ దుమ్ము దులిపారనే చెప్పుకోవచ్చు.జూన్ 2, 2014 నుండి రాష్ట్రంలో జరిగిన అన్ని మైనింగ్ అక్రమాలపై సమగ్ర విచారణకు ఆదేశించారు.అందులో కరీంనగర్ జిల్లాకి చెందిన ఓ ప్రస్తుత ఎమ్మెల్యే తో పాటు వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన గ్రానైట్స్ సంస్థలపై విచారణ జరిపించనున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు.గతంలో రాజన్న సిరిసిల్లలో జిల్లాలో సంచలనం సృష్టించిన నేరేళ్ల ఘటనపై కూడా ప్రత్యేక విచారణ జరిపిస్తామని సీఎం స్పష్టం చేశారు.వచ్చే అసెంబ్లీ సమావేశాల నాటికి పూర్తి నివేదికను సభ ముందు ఉంచుతామని ప్రకటించడంతో అక్రమార్కుల్లో గుబులు మొదలైంది.ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన వందల కోట్ల రూపాయల ఆదాయం ప్రైవేట్ వ్యక్తుల జేబుల్లోకి వెళ్లడంపై ఇప్పుడు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. గత ప్రభుత్వాల కాలంలో నామమాత్రపు పెనాల్టీలతో తప్పించుకున్న గ్రానైట్ మాఫియాకు,తాజా సిబిసిఐడి విచారణ ముకుతాడు వేస్తుందో లేదో వేచి చూడాలి.

## యువత నైపుణ్యాలను
# పెంపొందించుకోవాలి

▸పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




పెద్దపల్లి పట్టణంలోని ఇండియన్ మిషన్ హైస్కూల్‌లో పీస్ స్టార్ మినిస్ట్రీస్ ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ !! స్కిల్ ట్రైనింగ్, అరైవ్ అలైవ్ – ఫేస్ 3 రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని ఆయా రంగాల్లో ప్రత్యేక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని, ముఖ్యంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించేలా చూడాలని, అతివేగం మరియు మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణ్ రావు, నరేష్, ప్రవచనకర్త ఎస్పీ నాయక్ మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్
# విజేతగా పైడిమడుగు

✸రన్నర్‌గా రామాజీపేట

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో రామాజీపేట స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నెల రోజుల నుండి జరుగుతుండగా ఇందులో 40 జట్లు పాల్గొని తుది సమరం పైడిమడుగు టీం, రామాజీపేట టీంకు ఆదివారం రోజు జరగగా తుది పోరులో పైడిమడుగు జట్టు విజేతగా నిలిచి 20వేల రూపాయల ప్రైజ్ మనీ సొంతం చేసుకుంది అలాగే రన్నర్ టీం గా రామాజీపేట జట్టు నిలిచి పదివేల ప్రైజ్ మనీ గెలుచుకోవడం జరిగింది. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుధీర్ రావు పాల్గొనగా రామాజీపేట ,మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు లు బహుమతి ప్రధానం చేశారు ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ కు ఆర్గనైజర్లుగా దుగ్యాల చరణ్ రావు, కంటే నవీన్, మారంపల్లి రాజశేఖర్, మొగిలిపేట వంశీ లు వ్యవహరించి టోర్నమెంటు ఆహ్లాద వాతావరణం లో నిర్వహించారు. నిర్వాహకులు రామాజీపేట స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ టోర్నమెంట్లో లో పాల్గొన్న అన్ని జట్లకు అభినందనలు తెలుపుతూ రాబోయే కాలంలో యువకులు క్రీడలలో ఉత్సాహంగా పాల్గొంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంచి ఆలోచనతో ఇట్టి టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని తెలిపారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇందులో గ్రామ యువకులు,నాయకులు దొంగ భరత్ రెడ్డి, యాచమనేని శ్రీనివాసరావు, పటేల్,జీవన్ రెడ్డి, సూర విజయ్, సుద్దాల నరసయ్య అంబాల వంశీధర్ రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం శ్రీవిద్యారణ్య ఆవాస విద్యాలయం... ..

### మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం అని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)అన్నారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని శ్రీ సరస్వతి విద్యపీఠం వారి శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో ఆదివారం నిర్వహించిన 44వ వార్షికోత్సవ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల ప్రధానాచార్యులు,ఆచార్యులు,పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంతవాసులకు 44 సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు ఉన్నతస్థాయికి వెళ్ళేలా విద్యను అందించిన పాఠశాల అని పాఠశాలలో ఆచార్యులు విద్యతో పాటు పెద్దలను గౌరవించే విధానం సంస్కృతి సంప్రదాయాలు అందించే వాటిలో మొదటిది ఆవాస విద్యాలయం అని అన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు విద్యతో పాటు శారీరక,మానసిక ఉల్లాసం కోసం ఆటలపోటీల విషయంలో ముందు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మోనిక అనిల్,ప్రధానాచారులు,ఆచార్యులు, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ముక్క జితేందర్ గుప్త, ఆకుల రాజేందర్ పాల్గొన్నారు.

## మొక్కు చెల్లించుకున్న బిఆర్ఎస్ మండల కార్యదర్శి -రేపాకుల వెంకన్న

బయ్యారం,మార్చి29,ప్రభాతవార్త:

తెలంగాణ మాజీ ముఖ్య మంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అభిమాని బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న (ఆర్.వి) కేసీఆర్‌పై వినూత్నంగా తన అభిమానాన్ని చాటుకు న్నాడు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించాలని ఆకాంక్షిస్తూ బయ్యారం మండలం బాలాజీపేట గ్రామానికి చెందిన రేపాకుల వెంకన్న తమిళనాడు రాష్ట్రంలోని తిరువణ్ణామలై (అరుణాచలం) అత్యంత పవిత్రమైన శైవక్షేత్ర దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న అరుణాచలం శివయ్య సాక్షిగా గిరివలి అరుణాచలం పర్వతం చుట్టూ 14కిలోమీటర్ల మేర నడిచి గిరి ప్రదక్షిణ చేసి మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని సీఎం అయ్యాక మరల అరుణాచల శివయ్యను దర్శించుకుంటానని తెలిపారు. కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని స్వామివారిని వేడుకున్నారు. అరుణాచలంలో కేసీఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వం తెలంగాణకు మళ్లీ అవసరమని తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిన కేసీఆర్ పట్ల తనకున్న కృతజ్ఞతను చాటుకునేందుకే ఈ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. ఆర్.వి వెంట తన మిత్రులు కిరణ్, వెంకటాచారి, రవీందర్, నరేష్, వీరన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుఅందజేత

మహబూబాబాద్/కురవి,మార్చి29,ప్రభాతవార్త:

తెలంగాణ డిప్యూటి స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు కురవి మండలంలోని జుజురుతండాకు చెందిన ముగ్గురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ సహాయం పేదలకు వరం అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి పేదవారికి అండగా ఉంటూ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, దంత వైద్య నిపుణులు డాక్టర్ వీరన్ననాయక్, ఉప సర్పంచ్ శరత్, బానోత్ శ్రీరామ్, పార్టీ అధ్యక్షులు బానోత్ రవి, బానోత్ సురేందర్, పర్త, కస్నా, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సుమారు 145 కి పైగా పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్ , పశు వైద్యాధికారి డాక్టర్ విజేందర్ రావు పాల్గొన్నారు.

## సురక్షితంగా గమ్య స్థలాన్ని చేరుకోవాలి

### ఎస్సై ప్రశాంత్ రెడ్డి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ గమ్య స్థలానికి సురక్షి తంగా చేరుకోవాలని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఆదివారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో రాత్రి రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజలకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్, అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించినప్పుడే, ప్రమాదాలను నివారించవచ్చని ఆయన సూచించారు. ప్రమాదాలు కుటుంబ పెద్ద కోల్పోతే ఆ కుటుంబ సభ్యులు అనుభవించే బాధ ఊహించుకోలేమని, కుటుంబ సభ్యుల బాగోగులను దృష్టిలో పెట్టుకొని భద్రత ప్రమాణాలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడికి తరలిరావాలి

గార్ల,మార్చి29,ప్రభాతవార్త:

ఈనెల 30న తలపెట్టిన హైద్రాబాద్‌లో సంక్షేమ భవన్ ముట్టడి కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు అధికసంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సిఐటియ జిల్లా అధ్యక్షుడు కందునూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం కార్మికులతో కలసి సంబందిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రైవేటీకరణ చేయవద్దని, ప్రమాద, సహజ మరణాలకు ఇస్తున్న బెనిఫిట్స్‌లలో సహజ మరణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని, పెళ్లి, ప్రసూతి కానుకలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై కొనసాగిస్తున్న కక్ష సాదింపు చర్యలను ఆపాలని, కార్మికులకు కనీస వేతన చట్టం, కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్‌లుగా తెచ్చి కార్మికులకు జీవనోపాధి కోల్పోయే విధంగా పని గంటలు పెరిగే విధంగా పని భద్రత లేకుండా, మహిళలకు భద్రత లేకుండా పెట్టుబడి దారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మికులు, నాయకులు అదరు కలసి మార్చి 30వ తేదీన ఒక్కరోజు వేతనం పోయినా సరే మన హక్కుల కోసం అందరం మన పని మానుకొని చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మీడియాను అగౌరవపరిస్తే సహించేది లేదు

### పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జలకాంతం వ్యాఖ్యల పట్ల జగిత్యాల జర్నలిస్టుల నిరసన

### గజ్జలకాంతం ప్రెస్మీట్లను బహిష్కరిస్తూ తీర్మానం



జగిత్యాల, టౌన్ ప్రభాత వార్త:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం మీడియాపై అసభ్యకరమైన, అనుచితమైన భాషను ఉపయోగించి పాత్రికేయులను అవమానించిన నేపథ్యంలో భవిష్యత్తులో ఆయన పాల్గొనే ప్రెస్ మీట్ లు, కార్యక్రమాల కవరేజ్‌ను బహిష్కరించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) జగిత్యాల జిల్లా శాఖ మరియు జగిత్యాల ప్రెస్ క్లబ్ లు ఏకగ్రీవంగా తీర్మానించినట్లు యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణాచారి, జగిత్యాల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ లు తెలిపారు. ఆదివారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు పాత్రికేయులు గజ్జలకాంతం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగి ఉండి, రాజ్యాంగాన్ని తామే తయారు చేశామని, జై బాపు, జై సంవిదాన్ అనేదే మా లక్ష ్యం అంటూ,రాజ్యాంగాలను ప్రదర్శించే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి నాయకుడు, బాధ్యత కలిగిన వ్యక్తి ఇలాంటి పరుష పదజాలం, దూషణ మీడియాపై చెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు.భారత రాజ్యాంగం ఆర్టికల్ 19 (1) (ఏ) భావ ప్రకటన హక్కును ప్రతి పౌరుడికి కల్పించిందని, అయితే భావ ప్రకటన హక్కు కలిగి ఉన్నామంటూ, ఇతరుల భావ ప్రకటన హక్కులకు, మర్యాదకు భంగం కలిగించే విధంగా వ్యాఖ్యాన్యాలు చేయరాదంటూ ఇదే ఆర్టికల్‌లోని 5వ సబ్ క్లాజ్ తెలియజేస్తుందన్న విషయాన్ని గజ్జెల కాంతం విస్మరించడం సరికాదన్నారు. జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కించపరుస్తూ, వ్యక్తిత్వాలను హననం చేసేలా వ్యాఖ్యానాలు చేసిన గజ్జెల కాంతం కార్యక్రమాలను, ప్రెస్మీట్లను జగిత్యాల జిల్లా పరిధిలో బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. జగిత్యాల జిల్లా యూనియన్ మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జగిత్యాల డిసీసీ అధ్యక్షుడికి పంపినట్లు తెలిపారు. ఇటీవల బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న నాయకులు, రాజకీయ నేతలు సైతం మీడియాను కించపరిచేలా మాట్లాడుతున్నారని భవిష్యత్తులో ఇది పునరావృతం అయితే జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసం వారి కార్యక్రమాలను బహిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన సీనియర్ జర్నలిస్టులు కొత్తూరు మహేష్ కుమార్, ముక్క వేణుగోపాల్, గోపి కృష్ణారావు, మదన్మోహన్, రాజకుమార్, జహీరుద్దీన్, హరికృష్ణ, సిరిసిల్ల వేణు, బండ స్వామి, ప్రదీప్, హనుమంతు పటేల్, రాజు రెడ్డి, మహేష్, నరేష్, శ్రీధర్ రావు, రంజిత్, హరీష్, శమ్ము, శ్రీకాంత్, సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

మహబూబాబాద్ టౌన్,మార్చి29,ప్రభాతవార్త:

తెలుగుదేశం జాతీయ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం మహబూబాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు దివంగత ఎన్.టి.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఔన్నత్యాన్ని దశ, దిశలు వ్యాప్తి చెయించిన మహానాయకుడు ఎన్.టి.ఆర్ అని, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి పేద ప్రజలకు రూ.2కే కిలో బియ్యం, మండల వ్యవస్థ, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, స్త్రీలకు ఆస్తిలో సమాన హక్కు, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఏర్పాటు తదితర అనేక పథకాల రూపకల్పన చేశారని కొనియాడారు. ఎన్.టి.ఆర్ తదనంతరం నారా చంద్రబాబునాయుడు ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, మహిళలకు డ్వాక్రాగ్రూపుల ఏర్పాటు చేసి వారి సాదికారతకు తొడ్పడ్డారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా సునిత మంగిలాల్, పిట్టల రాము, ప్రేమ్‌చంద్ వ్యాస్, రంజిత్, కొండపల్లి రాంచంద్రమ్మ, కోటేశ్వర్‌రావు, వెంకన్న, నరేష్, శ్రీను, బాలునాయక్, విజయలక్ష్మి, విజయ్‌కుమార్, సత్యనారాయణ, శ్రీను, ఉపేందర్, పాష, సదానందం, రాజయ్య, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.